వెబ్, డిజిటల్ & ప్రింటింగ్ న్యూస్ పేపర్

THE MOST
Sensational
TELUGU DAILY
IN TELUGU STATES

www.kakatiyadaily@gmail.com



ఎడిటర్
ఇన్ చీఫ్
బెనర్జీనాథ్ చౌదరి

"తెలుగురాష్ట్రాల్లో 20సంవత్సరాలుగా నిరాటంకంగా ముద్రితమవుతున్న దినపత్రిక"

RNI.REGD.No.APTEL/2003/14530
POSTAL REGD.NO.AP/VJ/GTR/58/2005

"ప్రజాపక్షం- ప్రత్యక్షర సాక్ష్యం"

Estd: 2003

# కాకతీయ®

దినపత్రిక

19-03-2026 | గురువారం | గుంటూరు | రూ - 1-00 | పేజీలు : 8 | సంపుటి - 22 | సంచిక - 320

Epaper: kakatiyadaily.com | facebook: Kakatiya Daily | twitter.com: kakatiya | instragram.com : Kakatiya Daily

Editor in Chief
Benarji Naddh
7729995277, 9989320577

Published From : GUNTUR, KHAMMAM, ANANTAPUR & KAKINADA

కాకతీయ ఈపేపర్ కొరకు kakatiyadaily.com లాగిన్ అవ్వండి. 7729995277 వాట్సాప్‌కు జాయిన్ అవ్వండి.

Legal affairs
All Legal Affairs About kakatiya Should be filed in Guntur Courts only

## పిన్నెల్లికి బెయిల్ మంజూరు.. ఆయన సోదరుడికి షాక్



వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి గురజాల కోర్టు భారీ ఊరటను కల్పించింది. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. టీడీపీ నాయకుల జంట హత్యల కేసులో నిందితుడిగా ఉన్న ఆయన... గత 98 రోజులుగా నెల్లూరు జైలులో రిమాండ్ లో ఉన్నారు. సుదీర్ఘ కాలం తర్వాత ఆయనకు విముక్తి లభించడంతో పల్నాడు జిల్లాలోని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. అయితే, ఇదే కేసులో పిన్నెల్లి సోదరుడు వెంకట్రామిరెడ్డికి మాత్రం కోర్టు షాక్ ఇచ్చింది. ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం నిరాకరించింది. ఒకరికి బెయిల్ లభించి, మరొకరికి నిరాకరణ ఎదురవ్వడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది. త్వరలోనే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైలు నుండి విడుదల కానున్నారు.

## లాకప్‌లో నన్ను శారీరకంగా, మానసికంగా హింసకు గురి చేశారు: అంబటి రాంబాబు

సత్తెనపల్లి, నల్లపాడు, పట్టాభిపురం పోలీస్ స్టేషన్లలో తనపై నమోదైన అక్రమ కేసుల విషయంలో పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ, రాజకీయ ఒత్తిళ్లతో తనను 18 రోజుల పాటు సెంట్రల్ జైల్లో ఉంచేలా పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారని మండిపడ్డారు. ఇది సుప్రీంకోర్టు గత తీర్పులకు పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేశ్ చెబితేనే తనను కోర్టులో ప్రవేశ పెట్టారని మండిపడ్డారు. తనను లాకప్‌లో ఉంచిన సమయంలో పోలీసులు శారీరక, మానసిక హింసకు గురిచేశారని, దీనిపై న్యాయపోరాటం చేస్తానని అంబటి అన్నారు. తన నివాసం, వాహనాల మీద ఏడు గంటల పాటు దాడి జరుగుతుంటే పోలీసులు అడ్డుకోకుండా ప్రేక్షక పాత్ర వహించారని, కానీ దాడి చేసిన వారికి మాత్రం వెంటనే స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారని ధ్వజమెత్తారు.

# మంత్రివర్గ విస్తరణ లేనట్టేనా!



- ఆశావహుల ఆశలపై నీళ్లు
- కసరత్తు చేయని చంద్రబాబు
- ఉగాదికి ఉంటుందని భావించిన కొందరు ఎమ్మెల్యేలు
- ఆ ఊసే లేదని అంటున్న పార్టీ వర్గాలు
- ప్రస్తుతం ప్రాధాన్య అంశాలలైనే చంద్రబాబు దృష్టి

**రెండేళ్లు అయినా చూడాలి..**

**అమరావతి:** ఏపీలో మంత్రివర్గ విస్తరణపై కొద్ది రోజులుగా విస్తృత ప్రచారం సాగుతోంది. మంత్రి వర్గ మార్పులు ఉంటాయని.. అందులో తమకు అవకాశం ఉంటుందని చాలా మంది ఆశలు పెట్టుకున్నారు. వారి ఆశలపై చంద్రబాబు ఎప్పటికప్పుడు నీళ్లు కుమ్మరిస్తున్నారు. కేబినెట్ మార్పులు, చేర్పులపై అసలు ఆయన కసరత్తే చేయడం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం అత్యంత క్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల మధ్య రాష్ట్రాన్ని నడుపుతున్నారు. అమరావతి నిర్మాణానికి నిధుల సమీకరణ, పోలవరం పనుల పునరుద్ధరణ వంటి భారీ లక్ష్యాలు ఆయన ముందున్నాయి. ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు కూడా పూర్తికాకముందే మంత్రివర్గంలో మార్పులు చేస్తే, అది అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు పాలనాపరమైన అయోమయానికి దారితీస్తుంది. అందుకే, ప్రస్తుతం తన ఫోకస్ అంతా మిషన్ బిల్డ్ ఏపీపైనే తప్ప, రాజకీయ పదవుల పంపకంపై లేదని ఆయన స్పష్టమైన సంకేతాలిస్తున్నారు.

సాధారణంగా చంద్రబాబు మంత్రులకు తనదైన శైలిలో రిపోర్ట్ కార్డ్స్ ఇస్తుంటారు. ప్రస్తుతం ఉన్న మంత్రులు తమ శాఖలపై పట్టు సాధించి, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపడానికి కనీసం రెండేళ్ల సమయం ఇవ్వాలని ఆయన భావిస్తున్నారు. అప్పుడే ఎవరు సమర్థులు, ఎవరు విఫలమయ్యారనేది స్పష్టమవుతుంది. ఇప్పుడున్న మంత్రుల పనితీరును ర్యాంకింగ్‌ల ద్వారా పర్యవేక్షిస్తున్న సీఎం, ఇప్పుడే మార్పులు చేసి వారిలో నిరాశ నింపడం కంటే, వారిని మరింత ఉత్సాహపరిచి పని చేయించుకోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వానికి ఇప్పుడు అతిపెద్ద సవాలు సూపర్ సిక్స్ హామీల అమలు. ఉగాది నాటికి ఇళ్ల పట్టాల పంపిణీ, గృహ నిర్మాణ పనుల్లో వేగం పెంచడంపై సీఎం సీరియస్ డెడ్ లైన్లు విధించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, రాజకీయ సమీకరణాల కోసం పదవులు పంచుకుంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని చంద్రబాబుకు తెలుసని అంటున్నారు. రాజకీయాల కంటే ప్రజా సేవ అన్న నినాదంతోనే ముందుకు వెళ్లాలని ఆయన తన కేబినెట్ సహచరులకు సైతం దిశానిర్దేశం చేస్తున్నారు. ఉగాది నాటికి మంత్రి పదవులు దక్కుతాయని ఎదురు చూస్తున్న ఆశావహులకు నిరాశే మిగిలేలా ఉంది. రాజకీయ అవసరాల కంటే పాలనాపరమైన అవసరాలకే చంద్రబాబు పెద్దపీట వేస్తారు. ప్రస్తుతం ఉన్న మంత్రులందరూ తమ స్థానాల్లో సురక్షితంగా ఉన్నారని, కేబినెట్ విస్తరణ అనేది ప్రస్తుతానికి అజెండాలోనే లేని అంశమని స్పష్టమవుతోందని అనుకోవచ్చు.

### అంతా ప్రచారమేనా?

మంత్రివర్గ విస్తరణ ప్రచారం జరగడానికి రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. అది పదవులు ఆశిస్తున్న సీనియర్ ఎమ్మెల్యేలు తమ పేర్లను చర్చల్లో ఉంచడం ద్వారా అధిష్టానంపై ఒత్తిడి పెంచాలని చూడటం... రెండు, కూటమిలో అంతర్గత విభేదాలు ఉన్నాయని చూపేందుకు ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా ఇటువంటి లీకులను వదిలి ఉండవచ్చు. అయితే, పవన్ కళ్యాణ్, చంద్రబాబు మధ్య ఉన్న దృఢమైన సమన్వయం దృష్ట్యా, ఇటువంటి ప్రచారాలు కూటమిపై పెద్దగా ప్రభావం చూపడం లేదని భావిస్తున్నారు.





ఉగాది కానుక జాబ్ క్యాలెండర్
యువగళం హామీని నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు
పరాభవ నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు



10,060 ప్రభుత్వ ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్

| నోటిఫికేషన్ తేదీ | విభాగం | పోస్టుల సంఖ్య |
|---|---|---|
| మే 15, 2026 | ఉన్నత విద్య | 1500 |
| ఆగస్టు 15, 2026 | గ్రూప్ I | 91 |
| | హోమ్ శాఖ | 2778 |
| | ఇతర శాఖలు | 928 |
| సెప్టెంబర్ 15, 2026 | గ్రూప్ II | 750 |
| | ఇంజనీరింగ్ | 503 |
| | ఇతర శాఖలు | 506 |
| అక్టోబర్ 15, 2026 | పాఠశాల/ఇంటర్ విద్య | 3004 |
| | మొత్తం ఉద్యోగాలు | 10,060 |



జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

కాకతీయ ప్రాంతీయమ్

## డాలర్ జోరు.. రూపాయి బేజారు.. ఆల్‌టైమ్ కనిష్ఠానికి పతనం

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ మరోసారి చరిత్రాత్మక కనిష్ఠానికి పడిపోయింది. ఇవాళ్టి ట్రేడింగ్‌లో రూపాయి విలువ 92.63 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయిని నమోదు చేసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటం, దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ నిధుల తరలింపు కొనసాగడం వంటి అంశాలు రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో ఈరోజు ఉదయం 92.42 వద్ద ప్రారంభమైన రూపాయి, ఆ తర్వాత మరింత బలహీనపడింది. మంగళవారం రూపాయి 92.37 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. కీలకమైన 92.50 స్థాయిని దాటి కిందకు పడటంతో అమ్మకాల ఒత్తిడి పెరిగిందని, దీనికి తోడు బ్యాంకు సెలవుల కారణంగా డాలర్ల లభ్యత తక్కువగా ఉండటం కూడా రూపాయి పతనానికి కారణమైందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ దిలీప్ పర్మార్ వివరించారు. దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ భారీగా ఉందని ఆయన తెలిపారు. మరోవైపు పెరుగుతున్న దిగుమతుల బిల్లుల కారణంగా రూపాయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వీపీ రీసెర్చ్ అనలిస్ట్ జతీన్ త్రివేది అన్నారు.



# ఏపీలో 'దివ్యాంగ శక్తి' ప్రారంభం







### ఐదు రకాల బస్సుల్లో ప్రయాణానికి అవకాశం


ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఇప్పటికే బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారు. అయితే దివ్యాంగులకు ఇప్పటివరకు ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ కల్పిస్తున్న విషయం విదితమే. ఇకపై ఉచితంగా ప్రయాణించే సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. గత నెలలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయానికి ఆమోదముద్ర వేశారు. అనంతరం మార్చి 18 నుంచి ప్రారంభించారు. అందరికీ సమాన అవకాశాలు అందించేలా దివ్యాంగుల ప్రయాణాన్ని సులభతరం చేస్తూ వారిలో ఆత్మవిశ్వాసం నింపేలా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ పథకం ద్వారా ఏపీఎస్ఆర్టీసీలోని సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. 21 కేటగిరీల్లో 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు. వారి వెంట వచ్చే సహాయకులతో కలిపి 12.76 లక్షల మంది లబ్దిదారులకు ప్రయోజనం కలగనుంది. ఈ పథకం కోసం ఏటా రూ.207 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు.







## వ్యవసాయిరెడ్డి ....చేరేది ఆ పార్టీలోనా ?



విజయసాయిరెడ్డి కాస్తా వ్యవసాయిరెడ్డి అయిపోయారు. ఆయన 2025 జనవరి 25న తన ఎంపీ పదవికి వైసీపీకి రాజకీయానికి కూడా కలిపి ఒకేసారి వీడ్కోలు పలికేశారు. ఇప్పటికి పదిహేను నెలలు అయింది. ఈ మధ్యలో విజయసాయిరెడ్డి మీడియా ముందు హాట్ కామెంట్స్ చేస్తూ వచ్చారు తప్పించి రాజకీయంగా అయితే యాక్టివ్ గా లేరు. ఏ పార్టీలో కూడా చేరుతున్నట్లుగా హింట్ ఇచ్చినదీ లేదు. లేటెస్ట్ గా చూస్తే ఆయన వ్యవసాయం చేస్తూ కనిపించారు ఒక సామాన్య రైతుగా మారి సేంద్రియ వ్యవసాయం చేస్తున్న పిక్స్ బయటకు వచ్చాయి.

**డెడ్ లైన్ దగ్గరలో :** ఇక ఈ మధ్యనే విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను తిరిగి రాజకీయాల్లోకి వస్తున్నట్లుగా చెప్పారు. తాను జూన్ తరువాత రాజకీయంగా యాక్టివ్ అవుతాను అని కూడా ప్రకటించారు. అయితే ఏ పార్టీ అన్నది మాత్రం సస్పెన్స్ లో పెట్టారు. మరి విజయసాయిరెడ్డి ఏ పార్టీ తీర్థం పుచ్చుకుంటారు అన్నది చర్చగా మారింది. ఆయన ఆ మధ్యన మరో మాట అన్నారు. అవసరం అయితే తానే కొత్తగా ఒక ప్రాంతీయ పార్టీ పెడతాను అని. దాంతో ఆయన జూన్ నాటికి తన రాజకీయ భవిష్యత్తు మీద ఏమైనా తేల్చుకుంటారా అన్నది అంతా ఆసక్తిగా చూస్తున్నారు.

**వైసీపీకి దూరంగానే :** ఇక వైసీపీకి విజయసాయిరెడ్డి దూరంగానే ఉండొచ్చు అని అంటున్నారు. ఆయన ఆ మధ్య ప్రెస్ మీట్ లో వైసీపీ మీద కొంత వ్యతిరేకంగా మాట్లాడారు, దాంతో పాటుగా జగన్ మళ్ళీ సీఎం అయ్యేది కష్టమని కూడా జోస్యం చెప్పారు. ఆ దిశగా వైసీపీలో వ్యూహాలు కూడా ఏవీ అమలు చేయడం లేదని అన్నారు. కూటమి పార్టీలు విడిపోక పోతే వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం కష్టమని కూడా విజయసాయిరెడ్డి విశ్లేషించి చెప్పారు. దాంతో వైసీపీకి సహజంగానే కోపంగా ఉంటుంది. ఇక విజయసాయిరెడ్డి ఈ పరిణామాలు అన్నీ ఆలోచించిన మీదటనే వైసీపీ మీద ఈ తరహా కామెంట్స్ చేసారు అని అంటున్నారు.

**రాజకీయం మారుతుందా :** ఇక చూస్తే జూన్ నాటికి ఏపీలోనూ దేశంలోనూ రాజకీయం మారుతుందా అన్న చర్చ కూడా సాగుతోంది. దేశంలో ప్రస్తుతం నాలుగు రాష్ట్రాలకు ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిలో బీజేపీకి కచ్చితంగా దక్కేది అస్సాం మాత్రమే కనిపిస్తోంది అని అంటున్నారు. అది కాకుండా బీజేపీ అనుకున్నట్లుగా పశ్చిమ బెంగాల్ లో గెలిచి తమిళనాడులో పాగా వేస్తే దేశ రాజకీయం వేరే విధంగా ఉండొచ్చు లేకపోతే ఇంకో విధంగా ఉంటుంది. ఇక బీజేపీ కూడా భవిష్యత్తు ఆలోచనలు చేసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. దాంతో జూన్ తరువాత జాతీయ ముఖ చిత్రం మారుతుందని అంటున్నారు. ఇవన్నీ ఆలోచించే విజయసాయిరెడ్డి జూన్ ని డెడ్ లైన్ గా పెట్టారా అన్న చర్చ సాగుతోంది.

**కమలం చెంతనేనా :** విజయసాయిరెడ్డికి బీజేపీ పెద్దలతో మంచి రిలేషన్స్ ఉన్నాయని చెబుతున్నారు. ఇక రేపటి రోజున బీజేపీ వారికి కూడా కీలక నేతల అవసరం పడవచ్చు అని అంటున్నారు. ఇలా అన్నీ ఆలోచించినపుడు విజయసాయిరెడ్డి బీజేపీలోకి వెళ్ళే చాన్సెస్ ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. ప్రస్తుతానికి ఆయన వ్యవసాయిరెడ్డి ఆ తరువాత రాజకీయ వ్యవసాయం చేస్తారు అన్న మాట గట్టిగా వినిపిస్తోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## షర్మిల షాకింగ్ కామెంట్స్.. బాబాయ్ హత్యకు అసలు కారణం ఇదే..



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కడప ఎంపీ టికెట్ విషయంలోనే వివేకా హత్య జరిగిందని షర్మిల ఆరోపించారు. కడప ఎంపీ పదవికి అవినాశ్ రెడ్డి సరైన వ్యక్తి కాదని బాబాయ్ వివేకానందరెడ్డి తనతో స్వయంగా చెప్పారని షర్మిల వివరించారు. బాబాయ్ ఎంత చెప్పినా, అవినాశ్ కే జగన్ టికెట్ ఇచ్చారన్నారు. బాబాయ్ బతికి ఉంటే తనకు ఎప్పటికైనా అడ్డేనని ఎంపీ అవినాశ్ భావించారని షర్మిల వ్యాఖ్యానించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా షర్మిల విశాఖ జిల్లాలో పర్యటించారు. వివేకా హత్యపై పీసీసీ చీఫ్ షర్మిల తాజాగా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. వివేకానందరెడ్డి ఏడో వర్ధంతి రెండు రోజుల క్రితమే ముగిసింది. అయినా ఈ హత్య కేసుపై పెద్దగా పురోగతి లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దర్యాప్తు సంస్థ సరిగా వ్యవహరించలేదని, ఇంకా కొందరి పాత్రపై అనుమానాలను నివృత్తి చేయలేదని వివేకా కుమార్తె వైఎస్ సునీతారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దర్యాప్తు కొనసాగించమని ఆమె చేస్తున్న న్యాయపోరాటం విఫలయత్నమే అవుతోంది. ఈ నేపథ్యంలో వివేకా హత్య కేసుపై షర్మిల మరోసారి నోరు విప్పడం సంచలనంగా మారింది. వివేకా హత్యకు సంబంధించి ఆయన కుమార్తె, తన సోదరి వైఎస్ సునీత చేస్తున్న పోరాటానికి తొలి నుంచి షర్మిల మద్దతు చెబుతున్నారు. ఈ విషయమై పలుమార్లు బహిరంగంగా షర్మిల వ్యాఖ్యలు చేశారు. తన సోదరుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ తోపాటు కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి టార్గెట్ గా షర్మిల తరచూ చేస్తున్న విమర్శలు రాజకీయంగా పెను దుమారం రేపుతున్నాయి. వివేకాను హత్య చేసిన వారిని తాను అన్నా అని పిలిచిన వారే కాపాడుతున్నారని గతంలో షర్మిల ఆరోపించారు. పరోక్షంగా మాజీ సీఎం జగన్మోహనరెడ్డిని టార్గెట్ చేశారని అంటున్నారు.

ఇక తాజాగా కడప ఎంపీ అవినాశ్ రెడ్డిని పేరు ప్రస్తావిస్తూ షర్మిల చేసిన విమర్శలు కాకరేపుతున్నాయి. కడప ఎంపీ టికెట్ కోసమే హత్య జరిగిందంటూ షర్మిల వ్యాఖ్యానించడంతో వైసీపీని మాజీ సీఎం జగన్ ను మరోమారు ఈ వ్యవహారంలోకి షర్మిల లాగారాని చెబుతున్నారు. హత్య కేసులో సాక్షులు చనిపోతున్నారని, సునీత ప్రాణాలకు కూడా రక్షణ లేదని ఆమె గతంలో ఆందోళన వ్యక్తం చేశారు. తన చిన్నాన్న కుమార్తె సునీతారెడ్డి పోరాటానికి మద్దతుగా ఉంటానని, న్యాయం జరిగే వరకు వదిలిపెట్టబోమని అప్పట్లో స్పష్టం చేశారు. అయితే హత్య కేసు దర్యాప్తును ముగించినట్లు సీబీఐ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత సునీత ఆందోళన వ్యక్తం చేయడం, ఇప్పుడు షర్మిల కూడా ఆమెకు బాసటగా నిలుస్తున్నట్లు మాట్లాడటం రాజకీయ ప్రాధాన్యాంశంగా చెబుతున్నారు. నిందితులను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలనే ఆలోచనతో షర్మిల ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అనుమానిస్తున్నారు.


## పదవి దిగిపోతూ జేసీ హాట్ కామెంట్స్ !

తాడిపత్రి మునిసిపాలిటీకి చైర్మన్ గా జేసీ ప్రభాకర్ రెడ్డి 2021లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఆ పదవిలోకి వస్తారు అని ఎవరూ అనుకోలేదు. ఎందుకంటే ఆయన 2014లో తాడిపత్రి ఎమ్మెల్యేగా నెగ్గారు. ఎమ్మెల్యేగా పనిచేసిన వారు చైర్మన్ పదవిని ఎలా చేపడతారు అని అనుకోవచ్చు. కానీ జేసీ ప్రభాకర రెడ్డి రూటే సెపరేట్ కదా. అందుకే ఆయన తానే స్వయంగా పదవిలో ఉంటే తప్ప తాడిపత్రి పొలిటికల్ గా లైన్ లోకి రాదని వేసిన సూపర్ ప్లాన్ ఇది. దాంతో తన స్థాయిని తగ్గించుకుని మరీ చైర్మన్ అయ్యారు. తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి గుండె కాయ లాంటి చైర్మన్ పదవిని జేసీ చేపట్టడం వల్లనే టీడీపీ అక్కడ మళ్ళీ పుంజుకుంది. అది 2024 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బాగా కనిపించింది. జేసీ ప్రభాకర్ రెడ్డి తనయుడు పవన్ రెడ్డి ఎమ్మెల్యే అయిపోయారు.

**దేశంలోనే నంబర్ వన్ :** దేశంలోనే తాడిపత్రి నంబర్ వన్ అంటూ తన చైర్మన్ పదవి విరమణ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జేసీ హాట్ కామెంట్స్ చేశారు. తాను ఒక చైర్మన్ గా కాకుండా తాడిపత్రి మునిసిపాలిటీని తన సొంత ఇల్లుగా చేసుకుని పాలన చేశాను అన్నారు. ఇంట్లో వారి కోసం ఎలా కష్టపడతామో అలాగే తాను మునిసిపాలిటీ అభివృద్ధి కోసం కష్టపడ్డామని అన్నారు. మునిసిపాలిటీ ఆస్తులను అన్నీ రిజిస్ట్రేషన్ చేయించామని అలాగే ఖాళీగా ఉన్న స్థలాలను కబ్జా కానీయ కుండా గూగుల్ మాపింగ్ చేయించామని చెప్పుకొచ్చారు.

**రెండు వేల కోట్ల ఆస్తి :** ఈ రోజున చూస్తే తాడిపత్రి మునిసిపాలిటీ రెండు వేలకు పైగా కోట్ల ఆస్తులతో ఉంది అంటే దానికి కారణం తన పనితనం అని జేసీ చెప్పారు. వేరే ఎవరు ఉన్నా ఈ విధంగా చేసే వారు కాదని ఆయన అన్నారు. తాను తాడిపత్రిని అభివృద్ధి పథంలోకి తెచ్చాను అని చెప్పారు. అధికారులు సహా ఎవరూ కూడా తన జోరుకు స్పీడ్ కి అసలు మ్యాచ్ కారంటూ జేసీ హాట్ కామెంట్స్ చేశారు.

**బాధ్యత లేదంటూ :** బాధ్యత గురించి మాట్లాడుతూ జేసీ ప్రభాకరరెడ్డి సంచలన



వ్యాఖ్యలు చేశారు. చాలా మందికి బాధ్యత లేకుండా పోతోందని ఎంత సేపూ తమ కుటుంబం తాము అన్నట్లుగానే ఉంటున్నారని జేసీ విమర్శించారు. కానీ తాను అలా కాదని అందుకే ఆస్తులు తాను మునిసిపాలిటీకి కూడబెట్టాను అన్నారు. మునిసిపాలిటీ ఆస్తులను ఎవరూ ఏమీ చేయకుండా చట్టబద్ధంగా ఏమి చేయాలో అన్నీ చేశాను అన్నారు. అంతటితో ఆగకుండా ఆయన అధికారుల మీద సెటైర్లు వేశారు. కమిషనర్ ని సైతం ఆటపట్టిస్తూ ఆయన బుర్ర గట్టిది అని కామెంట్స్ చేశారు.

**రిటైర్ అయినట్లేనా :** జేసీ ఎమ్మెల్యే చేశారు, తిరిగి చైర్మన్ చేశారు, ఇపుడు ఆయన ఏమి చేయబోతున్నారు అని అంతా చర్చించుకుంటున్నారు. ఏడున్నర పదుల వయసులో ఉన్న ప్రభాకర్ రెడ్డి తన వారసుడిగా పవన్ ని ముందు పెట్టారు. తాను చైర్మన్ గా అనాడు చేయడం వెనక కూడా రాజకీయ వ్యూహం ఉంది. ఇపుడు ఏజ్ ఫ్యాక్టర్ వల్ల ఆయన రిటైర్ అవుతారా లేక మరోసారి చైర్మన్ గా పనిచేసేందుకు సిద్ధపడతారా అన్నది పార్టీలో చర్చ సాగుతోంది. పదవీ విరమణ వేళ కూడా ఎక్కడా తన తగ్గకుండా హాట్ కామెంట్స్ చేస్తూ వచ్చిన జేసీ రాజకీయం ఇప్పట్లో ఆగేలా లేదని కూడా అంటున్నారు. మొత్తానికి చూస్తే జేసీ ప్రభాకరరెడ్డి ఒక విలక్షణమైన నాయకుడిగానే చెప్పాల్సి ఉంది.

## చైనాకు వెళ్లాల్సిన నౌక భారత్ వైపు ప్రయాణం.. స్పందించిన కేంద్రం





చైనాకు తరలిస్తున్న రష్యా చమురు ట్యాంకర్ అక్వాటైటాన్ భారత్ వైపు మళ్లిందనే వార్తలపై భారత ప్రభుత్వం స్పందించింది. ఆ రష్యన్ ట్యాంకర్‌కు సంబంధించి తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో చమురు కొరతను అధిగమించేందుకు రష్యా నుంచి భారత్ దిగుమతులు పెంచింది. ఈ నేపథ్యంలో చైనాకు వెళుతున్న ఇంధన ట్యాంకర్ భారత్ వైపు మళ్లిందని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ ఇంధన ట్యాంకర్ కర్ణాటకలోని న్యూమంగళూరుకు ఈ నెల 21న చేరుకోనుందని కథనాలు పేర్కొన్నాయి. ఈ ట్యాంకర్ చైనాలోని రిజావో పోర్టుకు వెళ్లవలసిందని వెల్లడించాయి.

## రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తుమ్మల నాగేశ్వరరావు



రైతులకు తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీపి కబురు అందించారు. ఈ నెల 22వ తేదీన సుమారు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులను సీఎం రేవంత్ విడుదల చేయనున్నారని ఆయన వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు సంక్షేమం ఆగకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు చేయకపోయినా, రైతుల ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వం ఇవాళ్టి నుంచే కొనుగోళ్లను ప్రారంభించిందని తుమ్మల వెల్లడించారు. సిద్దిపేట జిల్లా నర్మెటలో రేపు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని చెప్పారు. ఈ సందర్భంగా నర్మెటలో మూడు రోజుల పాటు భారీ వ్యవసాయ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.






## శాలివాహన చక్రవర్తి కవియిత్రి మొల్ల జయంతి



**(కాకతీయ) గుంటూరు సిటీ మార్చి 18:** శాలివాహన చక్రవర్తి కవియిత్రి మొల్ల జయంతి సాంస్కృతిక వైభవం పాంప్లెట్స్ ను ఓబీసీ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షులు తురకా రామారావు అధ్యక్షతన బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు ఆవిష్కరించారు. మార్చి 22 న విజయవాడలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో “శాలివాహన చక్రవర్తి -- అతుకూరి మొల్ల సాంస్కృతిక వైభవం” కార్యక్రమం నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కుమ్మరి--శాలివాహన ప్రజాపతులతో పాటు బిసి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. కుమ్మరి వృత్తి మన సంస్కృతి, జీవన విధానానికి ప్రతీక. ఆ సంప్రదాయం నుంచి వెలుగొందిన మహాకవయిత్రి అతుకూరి మొల్లమాంబ “మొల్ల రామాయణం” ద్వారా తెలుగు సాహిత్యానికి విశేష సేవ చేశారు. అలాగే శాలివాహన చక్రవర్తి ధైర్యసాహసాలకు ప్రతీకగా అలాగే శాలివాహన శకం తో చరిత్రలో నిలిచారు. మార్చి 13న మొల్లమాంబ జయంతి, మార్చి 22న శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని బిజెపి ఓబిసి మోర్చా నిర్వహిస్తోంది. విజయవాడలోని వెన్యూ కన్వెన్షన్ హాల్ గ్రౌండ్ వద్ద ఉదయం 8 గంటల నుండి టెర్రకోట, కుమ్మరి ఉత్పత్తుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. సాయంత్రం 4 గంటలకు మహాసభ ఉంటుంది. ఈ మహాసభ లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి ఓబిసి మోర్చా పిలుపునిచ్చింది. ఈ యొక్క కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు లలిత్ ప్రజాపతి గారు నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాబ్జి నంద గారు ఓబీసీ మోర్చా రాష్ట్ర జోనల్ ఇన్చార్జి శ్రీ తుల్లిమిల్లి రామకృష్ణ గారు రాష్ట్ర కార్యదర్శి శ్రీ చిరక కుమార్ గౌడ్ భీమినేని చంద్రశేఖర రావు గారు శాలివాహన సంఘం గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు భూలక్ష్మి గారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బసవేశ్వర రావు గారు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**(కాకతీయ) గుంటూరు సిటీమార్చి 18:** రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రారంభించిన ‘దివ్యాంగ శక్తి’ పథకం ద్వారా దివ్యాంగులు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తూ ఎంతో లబ్ధిపొందుతున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా దివ్యాంగుల పింఛన్ ఇస్తున్న రాష్ట్రం మనదేనని గుర్తు చేశారు. ఛార్జీలు లేకుండా ఐదు రకాల బస్సులలో ఉచితంగా ప్రయాణించ వచ్చన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చరిత్రలో దివ్యాంగులకు ఎప్పుడు మేలు జరిగినా అది సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందని చైర్మన్ డేగల ప్రభాకర్ గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతి యేటా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించి వారిలోని ప్రతిభను గుర్తించేలా చేశామన్నారు. దివ్యాంగుల కోసం టీడీపీ అమలుచేసిన ప్రత్యేక పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి రాగానే 40 శాతం నుంచి 79 శాతం వరకు వైకల్యం ఉన్న దివ్యాంగులకు అప్పటివరకు అందుతున్న రూ.500 పింఛన్ను రూ.1000కి పెంచిందన్నారు. ఇలా ఐదేళ్ల వ్యవధిలో దివ్యాంగుల పింఛన్ మొత్తన్ని రూ.500 నుంచి రూ.2వేలు, రూ.3వేలకు పెరిగిందన్నారు. 2019 జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే వైకల్య శాతంతో పని లేకుండా పింఛన్ అందరకీ ఒకేలా అందజేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో దివ్యాంగులు నానా అవస్థలు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల పింఛన్ ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు.

## గుంటూరు ఆర్టీసీ బస్ స్టేషన్‌లో “దివ్యాంగ శక్తి” పథకానికి ఘన ప్రారంభించిన ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, మొహమ్మద్ నసీర్

### ఆత్మగౌరవం, స్వావలంబన దిశగా మరో అడుగు -- ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**(కాకతీయ) గుంటూరు సిటీ మార్తి 18:** గుంటూరు బస్ స్టాండ్ వద్ద దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించే “దివ్యాంగ శక్తి” పథకానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పచ్చజెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో దివ్యాంగులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ..దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో స్వాగతించదగ్గ విషయమని, టిడిపి ప్రభుత్వం ఎప్పటి నుంచో బడుగు బలహీన వర్గాల సంక్షేమం, సాధికారత కోసం కృషి చేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 12 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని, వారి ఆత్మగౌరవం మరియు స్వేచ్ఛాయుత జీవనం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా “ఇంద్రధనస్సు” పేరిట ఏడు సంక్షేమ పథకాలను ప్రకటించారని తెలిపారు. ఆ హామీల్లో భాగంగానే కేవలం రెండు మూడు నెలల్లోనే “దివ్యాంగ శక్తి” ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించడం, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ఇవ్వడం, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలతో దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ పథకం కోసం అదనంగా రూ.207 కోట్ల నిధులు కేటాయించడం ద్వారా దివ్యాంగులు సమాజంలో ఎవరి మీదా ఆధారపడకుండా స్వతంత్రంగా ముందుకు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఇప్పటికే “స్త్రీ శక్తి” పథకం కింద మహిళలకు లభిస్తున్న ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని, ఇప్పుడు దివ్యాంగులకు విస్తరించడం ఎంతో కీలకమని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేలు బస్సులో ప్రయాణించి దివ్యాంగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా దివ్యాంగులు తమకు ప్రత్యేక సీట్లు కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూనే, బస్సుల్లో ఎక్కేటప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఫుట్ స్టెప్స్‌ను మరింత సౌకర్యవంతంగా మార్చాలని కోరారు. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే తగిన మార్పులు తీసుకురావాలని హామీ ఇచ్చారు. ఏపీఎస్ ఆర్టీసీ పరిధిలో నడిచే సుమారు 40 సర్వీసుల్లో ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్య, ఉపాధి, దైనందిన జీవితంలో స్వేచ్ఛగా ముందుకు సాగాలని కోరారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.














కాకతీయ
అమరావతి

JAIN HIGH SCHOOL
Recognised by Govt. of Andhra Pradesh
Nursery-10th Class English Medium, Bapuji Road, Sangadigunta, GUNTUR 3. Ph : 0863-2224650

Director : Md. Munnu
IIT FOUNDATION
LIFE SKILLS
ABACUS & VEDIC MATHS

మా వద్ద అన్ని రకముల క్వాలిటీ నాన్‌వెజ్ ఐటమ్స్ లభించును. అన్ని ఫంక్షన్‌లకు, శుభకార్యములకు ప్యూర్ నేతితో మటన్ ధమ్ బిర్యాని చికెన్ ధమ్ బిర్యాని లభించును. చికెన్ తందూరి, చికెన్ జాయింట్, రుమాలీ రోటీ బాస్మతి రైస్‌తో కిచిడి, కబాబ్ మా ప్రత్యేకత.


హోటల్ అజ్మీర్ మహరాజ్
A/C, Non A/C
స్టేడియం రోడ్, గఫూర్ బిల్డింగ్స్, గుంటూరు.
సెల్ : 99667 46443, 9000003578

ఉగాది మరియు రంజాన్
శుభాకాంక్షలు
గుంటూరు
నగర ప్రజలకు
ఉగాది పర్వదిన
మరియు
ముస్లిం సోదరులకు
రంజాన్ పర్వదిన
శుభాకాంక్షలు.


డా॥ పోసాని శ్రీనివాసరావు
సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్
F.R.C.S. (London)

శ్రావణి హాస్పిటల్
అన్న శ్రీనివాసరావు కళ్యాణ మండపం దగ్గర,
ఓల్డ్‌బ్యాంక్ రోడ్, గుంటూరు.
ఫోన్. 0863-2217842, 2233622


రంజాన్ మరియు
ఉగాది శుభాకాంక్షలు
Ramadan Kareem
రంజాన్ పర్వదిన పండుగ సందర్భంగా
గుంటూరు నగర ప్రజలకు తెలుగుదేశంపార్టీ
నాయకులకు, కార్యకర్తలకు
రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు.
మరియు ఉగాది శుభాకాంక్షలు
యమ్.డి. నసీర్ అహ్మద్
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మైనార్టీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్
గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు



# రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమం

**కాకతీయ వినుకొండ** మండలంలోని అన్ని గ్రామాలలో రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమం భాగంగా గ్రామ గ్రామాన ఇంటింటి ప్రచార కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పిస్తూ, ముఖ్యంగా రైతులకు ఉపయోగపడే ఐదు ముఖ్య సూత్రాలను వివరంగా తెలియజేశారు. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న రైతులకు ముఖ్యమంత్రి సందేశంతో కూడిన పాంప్లెట్లను పంపిణీ చేసి, ఈ పథకాల ప్రయోజనాలను వివరించారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి పెదకంచెర్ల,ఏనుగుపాలెం,గ్రామంలో పాల్గొని, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏయివో ఆరిఫ్ వీఏఏ యశ్వంత్ ,గ్రామపెద్దలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



**కాకతీయ న్యూస్ : బాపట్ల జిల్లా:** ఏపీఐఐసీ ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కుల నిర్మాణం వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. బాపట్ల జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఎం.ఎస్.ఎం.ఇ పార్కుల నిర్మాణంతోనే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించడానికి వీలవుతుందని కలెక్టర్ చెప్పారు. నేపథ్యంలో నిజాంపట్నం, వేటపాలెం, అమర్తలూరు, పర్చూరు, బాపట్ల మండలాలలో ఎం.ఎస్.ఎం.ఇ పార్కుల నిర్మాణం చేపట్టాలన్నారు. భూముల కేటాయింపు, ఏజెన్సీల ఒప్పందాలు శరవేగంగా జరగాలన్నారు. పార్కుల అభివృద్ధి లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు. పర్చూరు మండలంలో స్థలం కేటాయింపులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉత్పత్తి రంగాలకు వేదికగా పార్కులు నిర్మించాలన్నారు. సూర్యలంక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అటవీ పరిరక్షణ చట్టం అనుసరించి అనుమతులు పొందాలని కలెక్టర్ చెప్పారు. సూర్యలంక అభివృద్ధిలో భాగంగా 90 సెంట్ల అటవీ భూమల కేటాయింపులపై వచ్చిన అభ్యంతరాలను పునఃపరిశీలించాలన్నారు. అభివృద్ధి కొరకు అటవీ భూములను వినియోగించుకోవాలంటే పరివేష్ పోర్టల్ లో సంబంధితశాఖ అధికారులు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఫారెస్ట్ కన్జర్వేటర్ చట్టం 1927 ప్రకారం ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. అటవీ పరిరక్షణ చట్టం అనుసరించి ప్రభుత్వం అనుమతులు పొందడంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు, పర్యాటక శాఖ అధికారి అలీఅస్గర్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ వై రామకృష్ణ, జిల్లా అటవీశాఖ అధికారి రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## శక్తి పథకాన్ని దివ్యాంగుల అందరూ సద్వినియోగం చేసుకోవాలి.... జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



**బాపట్ల కాకతీయ (మార్చి 18):** దివ్యాంగ శక్తి పథకాన్ని దివ్యాంగుల అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు.బుధవారం స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో దివ్యాంగ శక్తి పథకాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ఒక విశేషమైన రోజుగా ఆయన అభివర్ణించారు. మహిళలు సబలం అవటం కొరకు, వారి అవసరాల నిమిత్తం ప్రభుత్వం మహిళలకు శ్రీ శక్తి పథకం అందజేయడమైనదని ఆయన అన్నారు. ఈరోజు దివ్యాంగుల కొరకు దివ్యాంగ శక్తి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరి లో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. వికలాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని విస్తరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంద్రధనస్సు కార్యక్రమం కింద వివిధ పథకాలు ప్రవేశపెట్టడమైనదని అన్నారు. దివ్యాంగుల శక్తి పథకాన్ని ప్రజా ప్రతినిధులు వారి వారి నియోజకవర్గాలలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. 40 శాతం మరియు అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు ఈ పథకానికి అర్హులని ఆయన తెలిపారు. జిల్లాలో సదరం ధ్రువీకరణ పత్రాలు 22,518 మంది పొంది ఉన్నారని వీరందరూ ఈ పథకానికి అర్హులని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులో దివ్యాంగులు 50 శాతం రాయితీతో ప్రయాణమునకు అవకాశం కలదని, ఇప్పటినుండి ఈ పథకం ద్వారా ఉచిత ప్రయాణం సౌకర్యం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకం సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు మరియు ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించడానికి ఈ పథకం వర్తిస్తుందని ఆయన తెలిపారు.దివ్యాంగశక్తి పథకాన్ని వినియోగించుకోవడానికి దివ్యాంగులు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ పొంది ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. సదరం సర్టిఫికెట్లు లేని వారు సర్టిఫికెట్ల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా బస్సు ప్రయాణాలలో దివ్యాంగులకు ఉచితంగాను, వారితో పాటు వచ్చే ఎస్కార్ట్ వారికి టికెట్ చార్జీలో 50 శాతం రాయితీ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. పై తెలిపిన బస్ సర్వీసులో ఉచితంగాను, నాన్ స్టాప్, ఇంటర్ స్టేట్, సప్తగిరి ఎక్స్ప్రెస్ మరియు అల్ట్రా డీలక్స్ బస్సులకు పిడబ్ల్యుడి యొక్క పథకంతో ఎస్కార్ట్ తో సహా చార్జీల 50 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. బస్సులో ప్రయాణించినప్పుడు దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ నకలను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న పీహెచ్సీ బస్సు పాస్ లబ్ధిదారులందరూ గడువు ముగిసే తేదీ వరకు ప్రస్తుతం ఉన్న బస్సు పాసుల ఆధారంగా పై రాయితీ పొందేందుకు అనుమతించబడతారని ఆయన అన్నారు. చెల్లుబాటు అయ్యే బస్సు పాసులు చూపించినప్పుడు జీరో చార్జి టికెట్ లేదా 50% రాయితీ టికెట్ జారీ చేయబడుతుందని ఆయన తెలిపారు. దివ్యాంగ దరఖాస్తుదారులు వాట్సప్ ఆధారిత సేవ "మన మిత్ర" ద్వారా బస్ పాస్ సౌకర్యాన్ని కూడా పొందవచ్చన్నారు. పిడబ్ల్యుడి బస్సు పాస్ యొక్క చెల్లుబాటు తేదీ పూర్తయిన తర్వాత పాస్ హోల్డర్లకు కొత్త బస్ పాసులు జారీ చేయబడతాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని దివ్యాంగులందరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. పథకాల అమలులో వచ్చే ఇబ్బందులను అధిగమించి ముందుకు వెళ్లాలని, బస్ స్టేషన్లను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని, సిబ్బంది అందరూ సక్రమంగా పని చేయాలని, బస్సుల్లో దివ్యాంగుల కొరకు ప్రత్యేక సీట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్టీసీ అధికారులకు తెలిపారు. బస్సులలో సీట్ల సర్దుబాటు విషయమై ఆర్టీసీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆయన అన్నారు. చీరాల నుండి తెనాలికి నేరుగా బస్సు సౌకర్యం లేదని, ఈ విషయమై పై స్థాయి అధికారులతో చర్చించి సమస్యను తీర్చుటకు చర్యలు తీసుకోవడమైనదని ఆయన అన్నారు. అదేవిధంగా బాపట్ల నుండి బెంగళూరు హైదరాబాద్ కు బస్సులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.దివ్యాంగ శక్తి పథకం కొరకు ఏర్పాటు చేసిన బస్సును జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వారి అధ్యక్షతన పసుపులేటి లక్ష్మీనారాయణ అనే దివ్యాంగునిచే పచ్చ జెండా ఊపించి బస్సు ప్రయాణం ను, బస్సుల్లోనికి దివ్యాంగుల ప్రవేశానికి దివ్యాంగునిచే పచ్చ రిబ్బన్ కత్తిరింపచేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ బస్సు ప్రయాణం ఆర్టీసీ బస్టాండ్ నుండి జిల్లెలమూడి గ్రామం వరకు సాగింది. ఈ ప్రయాణంలో జిల్లా కలెక్టర్ జీరో టికెట్టును దివ్యాంగునికి అందజేశారు. ఈ ప్రయాణంలో కలెక్టర్ దివ్యాంగుల యొక్క సమస్యలను, ఈ పథకం ద్వారా వారు పొందే లాభాన్ని, ఈ పథకాన్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటారు, వారికి ఏ విధమైన సహాయ సహకారాలు కావలెనని ఆయన దివ్యాంగులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగశక్తి పథక ప్రారంభోత్సవం అనంతరం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలు లో దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన విందు లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొని వారితో సహపంతి భోజనం చేశారు.

# చీరాల ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య చొరవతో సీఎం సహాయ నిధి నుండి 105 మంది లబ్ధిదారులకు రూ 64,38,468/- పంపిణీ చేయడం జరిగింది



**కాకతీయ న్యూస్ :-బాపట్ల జిల్లా:** ఇప్పటివరకు 921 మందికి 8.35ఛీ సీఎం సహా నిధి చీరాల నియోజకవర్గం నందు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు సహకారంతో అందించడం జరిగింది.

**బాధితులకు అండగా సీఎం సహాయనిధి**

చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 105మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ 64,38,468/- జవీ=ఖీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చీరాల నియోజకవర్గం నందు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు 23 కోట్లతో నూతన క్రిటికల్ ప్లేయర్ యూనిట్ హాస్పిటల్ నిర్మిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు మెరుగు కొరకు 14 కోట్లతో హెల్త్ కేర్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి , చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల వేటపాలెం పట్టణ గ్రామ పార్టీ అధ్యక్షులు మండల స్థాయి నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనం నుంచి విక్రయం వరకు చంద్రబాబు రైతుకు అండగా నిలుస్తున్నారు : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట /కాకతీయ మార్చి 18:** నాదెండ్ల మండలాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని రైతులతో మాట్లాడి, వారికి ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలు.. అన్నదాత సుఖీభవపై అవగాహన కల్పించిన మాజీమంత్రి ప్రత్తిపాటి గత ప్రభుత్వం రైతుల్ని దగా చేస్తే.. కూటమి ప్రభుత్వం రైతుకష్టాన్ని గుర్తించి వ్యవసాయానికి దన్నుగా నిలుస్తోందని, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ మూడు విడతల సాయం రూ.20వేలు అందించిన ముఖ్యమంత్రి, తానిచ్చిన సూపర్ సిక్స్ హామీని నిలబెట్టుకున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన కూటమి నాయకులతో కలిసి చిలకలూరిపేట మండలం కోమటినేనివారి పాలెం, గంగన్నపాలెం.. నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామాల్లో పర్యటించారు. ముందుగా రైతులతో మాట్లాడి మిర్చి, మొక్కజొన్న దిగుబడుల గురించి తెలుసుకున్న ప్రత్తిపాటి, కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, రాయితీపై అందించే యాంత్రీకరణ పరికరాల గురించి వివరించారు. ప్రభుత్వం నిర్వహించే రైతన్నా మీకోసం కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని కూటమి శ్రేణులు, అధికార యంత్రాంగం రైతులకు అర్థమయ్యేలా వివరించాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్ర రైతాంగానికి పరాభవ నామ సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇర్లపాడు గ్రామసభలో గ్రామస్తుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. జగన్ బకాయిపెట్టిన ధాన్యం బకాయిలు చంద్రబాబు చెల్లించారు. గత పాలకులు రైతులకు మొండిచెయ్యి చూపించి, వారిని మాయమాటలతో మోసగించారని, ఆఖరికి ధాన్యం బకాయిలు కూడా చెల్లించని ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని ప్రత్తిపాటి తెలిపారు. గత ప్రభుత్వ ధాన్యం బకాయిలు రూ.1674 కోట్లను చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక చెల్లించారన్నారు.

**విత్తనం నుంచి విక్రయం వరకు చంద్రబాబు రైతులకు అండగా నిలుస్తున్నారు.**

ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు రైతులకు విత్తనాల నుంచి పంటల విక్రయం వరకు అన్నీ సకాలంలో అందిస్తూ వారికి అన్నివేళలా అండగా నిలుస్తోందన్నారు. రైతుల కష్టం, వారి క్షేమం గురించి ఆలోచించే నాయకుడు చంద్రబాబు అన్నారు. ఉద్యాన పంటల సాగు ప్రోత్సాహం కోసం ప్రభుత్వం 2.15 లక్షల మంది రైతులకు, రూ.1857 కోట్ల సాయం అందించిందన్నారు. నీటి వసతి ఉన్న రైతులు ఉద్యాన పంటల సాగుతో అధికలాభాలు పొందవచ్చన్నారు. డ్రోన్ల సాయంతో పురుగుమందుల పిచికారీ తేలికైందని, ఒక్కరోజులో 20, 25 ఎకరాలకు పురుగుమందు చల్లవచ్చని ప్రత్తిపాటి చెప్పారు. రూ.8లక్షల సబ్సిడీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే డ్రోన్లను రైతులు సాగుకు వినియోగించుకోవాలన్నారు. రూ.10వేల సబ్సిడీతో తైవాన్ స్ప్రేయర్లను అందిస్తున్నారని, సన్నచిన్నకారు రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పండించే పంట ఉత్పత్తులకు మంచి ధర అందించేందుకు ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రైతు నాయకులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, జాకోబు రాజు, గ్రామ నాయకులు లింగయ్య, నాగేశ్వరరావు, మామిళ్లపల్లి చందు, ఉమామహేశ్వరరావు, కోటి లింగం, అశోక్, కృష్ణమ నాయుడు, మన్నం శివయ్య, సర్పంచ్లు కోటేశ్వరమ్మ, దేవదానం, మోహన రాజేశ్వరి, గ్రామ నాయకులు, అగ్రికల్చర్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆత్మనిర్భరతకు "దివ్యాంగ శక్తి"..!

- వికలాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!
- ఉగాది కానుకగా దివ్యాంగులకు చంద్రబాబు వరాలు..!
- ఉచిత బస్ ప్రయాణం ప్రారంభోత్సవం ఎమ్మెల్యే జూలకంటి..



**మాచర్ల కాకతీయ మార్చి 18:** రాష్ట్రంలోని దివ్యాంగుల ఆత్మనిర్భరతకు దివ్యాంగ శక్తి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక హామీ అయిన దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణాన్ని కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ లో ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఆర్టీసీ బస్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి, బస్ కు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్ లో ప్రయాణిస్తున్న దివ్యాంగులకు కండెక్టర్ తో టికెట్ కొట్టించి, అందజేశారు. వారితో ముఖాముఖిగా మాట్లాడుకుంటూ.., మాచర్ల నుంచి వెల్దుర్తి వరకు బస్ లో ప్రయాణించారు.

**వికలాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!**

కూటమి ప్రభుత్వంలో వికలాంగుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. దివ్యాంగుల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పెన్షన్ను రూ.2 వేల నుంచి రూ.3 వేలకు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని, కూటమి అధికారంలోకి వచ్చిన వెనువెంటనే దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులు, దివ్యాంగులకు అధిక మొత్తంలో పెన్షన్ పెంచి అందిస్తోందన్నారు. రాష్ట్రం అప్పుల భారంలో ఉన్నప్పటికీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తుంటే.., వైసీపీ జీర్ణించుకోలేక రాజకీయ దురుద్దేశంతో కోర్టులో కేసులు వేసి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

**ఉగాది కానుకగా దివ్యాంగులకు చంద్రబాబు వరాలు..!**

గత ఏడాది అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంద్రధనస్సు పేరిట దివ్యాంగులకు ఆరు పథకాలను ప్రకటించారని ఎమ్మెల్యే జూలకంటి గుర్తు చేశారు, ఆర్థిక, సామాజిక భద్రత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఉగాది కానుకగా దివ్యాంగ శక్తి పథకాన్ని అమలు చేసి.., వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా వెల్దుర్తి వరకు బస్ లో ప్రయాణించిన అనంతరం దివ్యాంగులందరికీ దగ్గరుండి మరి భోజన వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా సేవ చేయడమే వేగేశన ఫౌండేషన్ లక్ష్యం



**బాపట్ల కాకతీయ (మార్చి18):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు మరియు వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు తన ఉదారతను చాటుకున్నారు. బుధవారం బాపట్ల, పట్టణంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిధిలోని వివిధ మసీదులలో నిరంతరం సేవలు అందిస్తున్న ఇమామ్ లు మరియు మౌజన్లకు వేగేశన ఫౌండేషన్ తరపున "రంజాన్ తోఫాను వేగేశన నరేంద్ర వర్మ రాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పర్వదినం క్రమశిక్షణ, త్యాగం మరియు దాతృత్వానికి నిదర్శనం. సమాజంలో శాంతి ని, ఆధ్యాత్మికతను పెంపొందించడంలో ఇమామ్ లు, మౌజన్ల పాత్ర ఎంతో కీలకమైనది. పవిత్రమైన ఈ నెలలో వారికి చిన్నపాటి గౌరవ కానుకగా 'రంజాన్ తోఫాను అందజేయడం మా వేగేశన ఫౌండేషన్ పొందిన అదృష్టంగా భావిస్తున్నాను అని ఎమ్మెల్యే తెలియజేశారు. బాపట్ల నియోజకవర్గంలో ని ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో, అల్లాహ్ దీవెనలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే అన్నారు. వేగేశన ఫౌండేషన్ కేవలం రాజకీయాల కు పరిమితం కాకుండా, సామాజిక బాధ్యత తో ప్రతి పండుగకు నిరుపేదలకు, సేవాతత్పరులకు అండగా నిలుస్తోందని గుర్తు చేశారు. బాపట్ల నియోజకవర్గాన్ని మత సామరస్యానికి వేదికగా తీర్చిదిద్దడమే తన ఆశయమని ఆయన పునరుద్ఘాటించారు. తోఫా అందుకున్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే స్వయంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే చొరవను కొనియాడుతూ, తమకు అండగా నిలిచినందుకు ఇమామ్ లు మరియు మౌజన్లు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు మరియు దువా (ఆశీస్సులు) అందజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, నియోజకవర్గ నాయకులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ వర్సిటీకు రూ.38.88 లక్షల ప్రాజెక్ట్ మంజూరు



**చేబ్రోలు/కాకతీయ మార్చి-18.** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అధ్యాపకులకు న్యూఢిల్లీలో గల భారత ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ( సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ) నుంచి రూ.38.88 లక్షల విలువ గల ప్రాజెక్టు మంజూరైనట్లు వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " ఫోటోసింథటిక్ ప్లాస్మోనిక్ బయో సెమికండక్టర్ నానోహైబ్రిడ్స్ విత్ సింగల్-ఆటమ్ నానోజైమ్స్: యాన్ ఇన్నోవేటివ్ టెక్నాలజీ ఫర్ సెలెక్టివ్ సీవోటూ టు ఫ్యూయల్ కన్వర్షన్" అనే అంశంపై 2 సంవత్సరాల పాటు ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్కు ప్రధాన పరిశోధకుడిగా బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. షేక్ ఫిర్దోజ్ వ్యవహరిస్తుండగా, సహ--ప్రధాన పరిశోధకులుగా ప్రొఫెసర్ టీసీ వెంకటేశ్వరులు, ప్రొఫెసర్ డీ. జాన్ బాబు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ పరిశోధనలో ఫోటోసింథటిక్ ప్లాస్మోనిక్ బయో-సెమీకండక్టర్ నానోహైబ్రిడ్స్ను సింగిల్-ఆటమ్ నానోజైమ్స్తో సమన్వయం చేసి, కార్బన్ డయాక్సైడ్ను సమర్థవంతంగా మరియు ఎంపికాత్మకంగా స్వచ్ఛమైన ఇంధనంగా మార్చడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## దివ్యాంగ శక్తి'తో చంద్రబాబు దివ్యాంగుల ఆర్థిక స్థిరత్వానికి, ఆత్మాభిమానానికి బాసట నిలిచారు : ప్రత్తిపాటి.









**చిలకలూరిపేట/కాకతీయ మార్చి-18:** దివ్యాంగశక్తి పథకం ప్రారంభంతో ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగుల ఆత్మాభిమానానికి, ఆర్థిక స్థిరత్వానికి బాసటగా నిలిచారని ప్రత్తిపాటి తెలిపారు. సమాజ ప్రగతిలో దివ్యాంగులకు సమాన అవకాశాలు లభించాలన్న లక్ష్యంతోనే కూటమిప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమినాయకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్వయంగా ఆర్టీసీ టిక్కెట్లు అందించి, వారితో కలిసి బస్సులో ప్రయాణించిన ప్రత్తిపాటి.. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు.

**వైకల్య సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం అండగా నిలిచింది.**

గత ప్రభుత్వం వైకల్యాన్ని కూడా తమ స్వప్రయోజనాలకు వినియోగించుకొని, దివ్యాంగులను అవమానించిందని ప్రత్తిపాటి చెప్పారు. కానీ నేడు కూటమిప్రభుత్వం 40 శాతం వైకల్యమున్న ప్రతి దివ్యాంగుడు/రాలికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. 21 రకాల వైకల్యాలతో బాధపడే దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రాష్ట్రంలోని దివ్యాంగులు.. వారి సహాయకులు 12.76 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. చంద్రబాబు, కూటమిప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాలపై వైసీపీ చేస్తున్న విషప్రచారాన్ని దివ్యాంగులు సమర్థవంతంగా తిప్పికొట్టాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

**కూటమి ప్రభుత్వం లో 3,500 కొత్త దివ్యాంగ పింఛన్ల మంజూరు.**

త్వరలోనే నియోజకవర్గంలో 3,500 మంది దివ్యాంగులకు కొత్తపింఛన్లు మంజూరు కానున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. దివ్యాంగుల సంక్షేమం.. సంతోషం కోసం చంద్రబాబు ఆలోచించినంతగా నాడు.. నేడు.. రేపు ఎప్పుడూ ఎవరూ ఆలోచించలేదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. దివ్యాంగుల పింఛన్ ను రెండింతలు పెంచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. 5కోట్ల ప్రజల్లో అన్నివర్గాలకు ఏదోరకంగా ప్రభుత్వ మేలు జరగాలన్నదే చంద్రబాబు ఆలోచనని ప్రత్తిపాటి చెప్పారు. దివ్యాంగులు ఎప్పుడు ఏపనిమీద ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినా, అధికారులు వారితో మర్యాదగా ప్రవర్తించి, సమస్యలు పరిష్కరించాలని ప్రత్తిపాటి సూచించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



**కాకతీయ వినుకొండ** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా వినుకొండ నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పరాభవ నామ ఉగాది పర్వదిన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరం ప్రతి ఇంటికి కొత్త ఆశలు, కొత్త సంకల్పాలు, విజయాల దిశగా కొత్త దారులు చూపాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగ మన తెలుగు సంస్కృతి, సంప్రదా యాల ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మన జీవితంలోని సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలని చెప్పే గొప్ప సందేశమని తెలిపారు. ప్రతి పరిస్థితినీ ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం..



**చిలకలూరిపేట/కాకతీయ మార్చి-18.** స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని తహశీల్దార్ మొహమ్మద్ హుస్సేన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాన్యులకు మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్ రామలింగారెడ్డి బృందం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.సాయంత్రం వరకు జరిగిన ఈ శిబిరాన్ని ప్రజలు పెద్ద సంఖ్యలో సద్వినియోగం చేసుకున్నారు.అనంతరం తహశీల్దార్ స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది మరియు ఆసుపత్రి ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నీవర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే జూలకంటి

**(కారంపూడి కాకతీయ న్యూస్ :- 18):** అన్నీ వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో చొప్పవరపు వెంకాయమ్మ కు సీఎం రిలీఫ్ ఫండ్(48000) నగదు చెక్కును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., అనారోగ్యంతో ఆపదలో ఉన్న ఎందరో అభాగ్యులకు సహాయ నిధి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదుకుంటున్నారని ఆయన వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి చూసి జగన్ రెడ్డి జీర్ణించుకోలేక కూటమి పార్టీలపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండలం మాజీ కోఆప్షన్ తండ మస్తాన్ జానీ, కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, తదితర కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాచర్లలో బడుగు, బలహీన వర్గాల సేవే లక్ష్యంగా ముందుకొచ్చిన యువ న్యాయవాది

### బత్తుల బాబురావు జనసేన నాయకుడు (వకీల్ సాబ్)



**మాచర్ల కాకతీయ మార్చి 18:** మాచర్ల పట్టణానికి చెందిన ఒక యువ న్యాయవాది బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం జనసేన పార్టీ తరఫున సేవ చేయాలనే ఆశయంతో ముందుకు వచ్చారు. సామాజిక న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణ, మరియు స్థానిక సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఆయన రాజకీయ రంగంలోకి అడుగుపెట్టినట్లు తెలిపారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఈ న్యాయవాది, గత కొన్నేళ్లుగా న్యాయ సేవల ద్వారా అనేక మంది పేదలకు సహాయం అందించారు. ముఖ్యంగా ఉచిత న్యాయ సలహాలు, హక్కులపై అవగాహన కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మార్గదర్శకత్వం వహించారు. ఇప్పుడీ సేవా భావాన్ని మరింత విస్తరించేందుకు రాజకీయ వేదికను ఎంచుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. “ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశంతోనే ముందుకొచ్చాను. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి నా ప్రాధాన్యం,” అని ఆయన అన్నారు. స్థానిక యువత, సామాజిక వర్గాల ప్రతినిధులు ఆయన నిర్ణయాన్ని స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు. మాచర్ల పట్టణంలో విద్య, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆయన కోరుకుంటున్నారు. రాజకీయ రంగంలోకి ప్రవేశించిన ఈ యువ న్యాయవాది భవిష్యత్తులో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

# ఏజెన్సీల ఆటలతో ప్రజల ఆవేదన

- **బ్లాక్‌లో గ్యాస్ విక్రయాలు జోరుగా**
- **కిలో గ్యాస్ రూ.300కు విక్రయం**
- **అధికారుల నిర్లక్ష్యం పై విమర్శలు**
- **గృహ వినియోగదారులకు కొరత, వ్యాపారస్తులకు సులభ సరఫరా? అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి**
- **స్టాక్ బోర్డులు లేకపోవడం వల్ల పారదర్శకత లోపం**
- **రోజుల తరబడి ఎదురు చూస్తున్న వినియోగదారులు -- ఎండలో కష్టాలు**
- **పర్యవేక్షణ లోపంతో ఏజెన్సీల ఇష్టారాజ్యం**
- **బుక్ చేసిన గ్యాస్ అందక బ్లాక్ మార్కెట్ వైపు ప్రజల మొగ్గు**
- **మాచర్లలో గ్యాస్ సిలిండర్ల కొరత బ్లాక్ మార్కెట్ దందా పై వినియోగదారుల ఆగ్రహం**




**మాచర్ల కాకతీయ మార్చి18:** మాచర్ల పట్టణంలో గృహ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు పొందడం రోజురోజుకు కష్టసాధ్యంగా మారుతోంది. సాధారణంగా సులభంగా లభించాల్సిన గ్యాస్ సిలిండర్లు ఇప్పుడు అరుదైన వస్తువులుగా మారిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో కొంతమంది గ్యాస్ ఫిల్లర్లు ఈ పరిస్థితిని అవకాశంగా మార్చుకొని బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు సిలిండర్లను విక్రయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా ఒక కిలో గ్యాస్ ధర సుమారు రూ.120 ఉండగా, ప్రస్తుతం బ్లాక్ మార్కెట్‌లో అదే గ్యాస్‌ను కిలోకు రూ.300 చొప్పున విక్రయిస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు.

ఒక గ్యాస్ సిలిండర్‌లో 14 కిలోల గ్యాస్ ఉండగా, బ్లాక్ మార్కెట్‌లో అది రూ.5,500 పైగా అమ్ముడవుతోందని సమాచారం. ఈ పరిస్థితి సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోంది. వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేకపోయినా, అదే సిలిండర్లు వ్యాపారస్తులకు ఎలా అందుతున్నాయనే ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు. గ్యాస్ ఏజెన్సీలు ఉద్దేశపూర్వకంగా కొరత సృష్టించి, బ్లాక్ మార్కెట్‌కు ప్రోత్సాహం ఇస్తున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్యాస్ కోసం బుకింగ్ చేసిన వినియోగదారులు రోజులు గడిచినా సిలిండర్లు అందక తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఎండలో గంటల తరబడి గ్యాస్ గోదాముల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఏజెన్సీలను ప్రశ్నిస్తే “గ్యాస్ అయిపోయింది, వచ్చేవరకు వేచి ఉండండి” అనే సమాధానమే వస్తోందని వినియోగదారులు వాపోతున్నారు. కొన్నిసార్లు ఏజెన్సీ సిబ్బంది వినియోగదారులతో వాగ్వాదాలకు దిగుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో వినియోగదారులు తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలు చెల్లించి బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీనివల్ల వారి కుటుంబ వ్యయాలు మరింత పెరుగుతున్నాయి. ఇక అధికారుల వైఖరి కూడా ప్రశ్నార్థకంగా మారింది. గ్యాస్ ఏజెన్సీల వద్ద ఎంత స్టాక్ ఉందో వెల్లడించే స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలని, అధికారులు స్వయంగా పర్యవేక్షణ చేసి గృహ వినియోగదారులకు నేరుగా సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పర్యవేక్షణ లోపం కారణంగానే ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని వారు మండిపడుతున్నారు. మాచర్లలో నెలకొన్న ఈ పరిస్థితి వెంటనే పరిష్కారం కానట్లయితే, ఇది మరింత తీవ్రమైన సమస్యగా మారే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టి, వినియోగదారులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.

## ప్రభుత్వానికి పన్ను వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ.. శునకాలను ఎందుకు నియంత్రించలేకపోతున్నారు.

### సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి.బి.శ్రీను నాయక్.



**చిలకలూరిపేట/కాకతీయ మార్చి-19:** ప్రభుత్వం పన్ను వసూళ్ల మీద రాయితీ ఇస్తూ రాష్ట్రం అంతటా మున్సిపల్ అధికారుల చేత వసూలు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, పన్నువసూళ్లపై ఉన్న శ్రద్ధ, వీధి శునకాలను నియంత్రించడంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. పట్టణములో ఇటీవల కాలంలో 10వ వార్డులో సుమారు 11 మందికి విధి శునకాలు కరిస్తే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. ఈ వార్డుతోపాటు పలు వార్డుల్లో వీధి శునకాలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి, ప్రజలు వీధి శునకాల బారి నుంచి ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని బతకవలసిన పరిస్థితి ఏర్పడ్డాయని,మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లనే ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడ్డాయని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ తీవ్రస్థాయిలో విమర్శించారు.బుధవారం ఆయన స్థానిక సిపిఐ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ వీధి శునకాల సమస్యలను మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకోని వెళ్లిన ఉపయోగం లేకుండా పోయిందని, చివరికి వారి పదవీకాలం కూడ ముగిసిందన్నారు. అధికారులు ఏ బి సి వ్యాక్సిన్ చేసి తిరిగి అదే ప్రాంతంలో వదులుతున్నారని కుక్కలు తిరిగి ఆ ప్రాంతంలో యదేచ్ఛగా స్వైర విహారం చేస్తూ ప్రజలపై దాడులు చేస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రకారం వీధి శునకాలను ప్రజల నివాస ప్రాంతాల నుంచి, దేవాలయాలు, పాఠశాల, ఆసుపత్రి లాంటి సున్నిత ప్రదేశాల నుంచి తీసుకుని వెళ్లి సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి యోగక్షేమాలను చూడాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కూటమి ప్రభుత్వం ఇవ్వలేదన్న.. మాజీ ఎమ్మెల్యే బొల్లా

### ప్లాట్లు కొనుక్కునే వాళ్లు ప్రాపర్ డాక్యుమెంట్స్ చూసుకోవాలన్న... బొల్లా



**కాకతీయ వినుకొండ** పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఎసి సభ్యులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు ముందుగా నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మరియు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సమావేశం బొల్లా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన మొక్క జొన్న పత్తి కందులు అపరాలు ఆర్ బి కే ద్వారా రైతులకు పంటలు కొంటామని చెప్పటమే గాని ఈరోజుకు కొన్న పాపాన బాలేదన్నారు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులు సంతోషంగా ఉన్నారని, అది ప్రతి రైతును అడిగితే తెలుస్తుందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలను మూసివేయడంపై అంతరాయమేమని ప్రశ్నించారు.ప్రతి రైతుకు హార్టికల్చర్ పంటలను వేసుకుంటే ఎకరాకు లక్ష రూపాయల సబ్సిడీ ఇస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదని ఆరోపించారు. పి 4 కింద దత్తత ఎన్ని కుటుంబాలు తీసుకున్నారు వారికి చేసిన మంచి ఏమిటో తెలియజేయాలన్నారు ఎక్కడైనా ఒక కుటుంబం చేతనైన మేము కూటమి ప్రభుత్వం మమ్మల్ని పేదరికం నుంచి కాపాడిందని చెప్పించాలన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడినాక పేదలకు మూడు సెంట్ల భూమి ఇస్తామన్న హామీ కూడా నెరవేర్చలేదని ఒక్క ఇల్లయిన కట్టారని విమర్శించారు. పేదలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ కూడా బ్లాక్ మార్కెట్‌లో దొరకని పరిస్థితి ఉందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలో భూకబ్జాలు విపరీతంగా జరుగుతున్నాయని, అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి ప్రజలను మభ్యపెట్టి భూములను అమ్ముతున్నారని ఆరోపించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భూముల విషయంలో కన్వర్షన్లు డాక్యుమెంట్స్ కరెక్ట్ గా ఉన్నాయో లేవో జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు సూపర్ సిక్స్ అంతా గ్రాఫిక్స్ ఏనని అన్నారు అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళు లాగా చూస్తామని తెలియజేసిన కూటమి ప్రభుత్వం ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపించాలన్నారు సంక్షేమం రైతులకు ఇన్పుట్స్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు ప్రతి మహిళకు 1500 రూపాయలు ఇస్తామని ఇంకా ఇవ్వలేదు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని అది ఇవ్వలేదన్నారు ఈరోజుకు కొత్త పెన్షన్ ఒకటి కూడా ఇచ్చారని విమర్శించారు వైసిపి హయాంలో 17 మెడికల్ కాలేజీలు తెచ్చామన్నా గవర్నమెంట్ స్కూళ్లను బాగు చేసి పిల్లలకు యూనిఫామ్లు బ్యాగులు షూ లు మధ్యాహ్న భోజనాలు అంగన్వాడి కేంద్రాల్లో మంచి ఫుడ్ అందించిందన్న వైసీపీ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎంపీలు డ్రగ్స్ కేసు ఉంటే ఏం చేశారన్నారు వెంచర్లు గ్రానైట్ మట్టి ఇసుక బియ్యము మద్యము వాళ్ల నుంచి మీ నాయకులు జె టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు పనిచేయకుండా చేశామని చెప్పుకోవటమే పీహెచ్డీ చేసిందన్న కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమంలో ఎం.ఎన్. ప్రసాద్ అంజిరెడ్డి శ్రీరామ్మూర్తి కొత్తమా శివ దండు చెన్నయ్య వెంకట్రావు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.










## రాజమౌళి 'వారణాసి'పై లేటెస్ట్ అప్డేట్!

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా ప్రియాంక చోప్రా జోనస్ హీరోయిన్ గా గ్లోబల్ దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "వారణాసి" కోసం అందరికీ తెలిసిందే. ఎన్నో అంచనాలు సెట్ చేసుకున్న ఈ చిత్రం ఇంటర్నేషనల్ ఆడియెన్స్ నే టార్గెట్ గా చేసుకొని భారీ హంగులతో తెరకెక్కుతుంది. ఇక ఈ సినిమా షూటింగ్ సహా పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా పూర్తవుతున్నాయి. మెయిన్ గా సినిమా గ్రాండ్ విజువల్స్ పని మరింత వేగంగా పూర్తవుతుంది. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా షూట్ పై లేటెస్ట్ అప్డేట్ తెలుస్తుంది. దీని ప్రకారం ఈ సినిమా తాలూకా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లోనే కీలక టాకీ పార్ట్ జరుగుతుందట. హీరో మహేష్ బాబు, విలన్ పృథ్వీ రాజ్ నడుమ ఇంట్రెస్టింగ్ సీన్స్ ని జక్కన్న తెరకెక్కిస్తున్నారట. మరి ఇవెలా ఉంటాయో చూడాలి. ఇక ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందిస్తుండగా కార్తికేయ, కే ఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్నారు.

## బిల్లు ఎగ్గొట్టిన ప్రబుద్ధులు



| ఎల్. ముత్యాలబాబు | కోటేశ్వరరావు | పాముల చిననారాయణ | షేక్ సుబాని |
|---|---|---|---|
| చీరాల | చెరుకుపల్లి | కనిగిరి | పొన్నూరు |







Printed, Published & Owned by **Mandalapu Benarji Naddh** and Printed at Raghava Printers, N.T.R. journalist Colony, Near Dakshnya, J.K.C. College Road,GUNTUR,and Published at N.T.R. journalist Colony, Near Dakshnya, J.K.C. College Road,GUNTUR, Editor.: Mandalapu Benarji Naddh

## ఆరోగ్యంపై అవగాహన సదస్సు

రాజుపాలెం:(కాకతీయ) పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం, కొండమోడు అంగన్వాడి సెంటర్ నందు ఆరోగ్యం పైన అవగాహన సదస్సు ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గర్భిణీ స్త్రీలు బాలింతలు వృద్ధులు చిన్నపిల్లలు ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం విహారం గురించి తెలియపరచడం జరిగింది. ముఖ్యంగా ఎండాకాలంలో సాత్వితహారము సీజన్లో దొరికే పండ్లు ఫలాలు, తృణధాన్యాలు, ఆకుకూరలు, రాగి జావా, సబ్జా గింజ,నిమ్మకాయ రసము, చెరుకు రసము, మజ్జిగ ఎక్కువ తీసుకోవలెను. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కాసింబి, ఆయా పార్వతి ,గ్రామ పెద్దలు భక్తిని వెంకటేశ్వర్లు, గంగమ్మ ,సాయి, బుజ్జి ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ కాంపౌండర్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ ప్రాంగణానికి 'సుందర' రూపునివ్వాలి

### - మున్సిపల్ కమిషనర్‌కు బిటిఏ విన్నపం

**నాయుడుపేట (కాకతీయ)మార్చి 18:**
నాయుడుపేట పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. బుధవారం ఈ మేరకు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లాకు వినతిపత్రం అందజేశారు.



అభివృద్ధి చేయాల్సిన అంశాలు:
బిటిఏ రాష్ట్ర నాయకులు పేర్నాటి రామకృష్ణ మాట్లాడుతూ.. పట్టణానికి నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం కళ తప్పిందని, తక్షణమే విగ్రహానికి రంగులు వేయించి, ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతో అలంకరించాలని విజ్ఞప్తి చేశారు. మహనీయుల విగ్రహాల పట్ల గౌరవం చాటుతూ, ఆ ప్రాంతాన్ని సందర్శనీయంగా మార్చాలని మున్సిపల్ అధికారులను కోరారు.
మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరితగతిన సుందరీకరణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిటిఏ నాయుడుపేట మండల ప్రతినిధి పిగిలాం సుబ్రహ్మణ్యం, కోశాధికారి కావలి మల్లికార్జున మరియు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ పరిశీలన..

## వేంసూరు రైతులకు బంగారు భవిష్యత్తు దిశగా భారీ అడుగు!

**సత్తుపల్లి(కాకతీయ)మార్చి 18:**
వేంసూరు మండలం కల్లూరుగూడెంలో నిర్మాణంలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఫ్యాక్టరీ నిర్మాణ పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేశారు.
సుమారు రూ.100 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న ఈ పామాయిల్ ఫ్యాక్టరీ పనులు ఇప్పటికే దాదాపు 60 శాతం పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ఆధునిక మలేషియా సాంకేతికతతో ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుండటం విశేషమన్నారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా వేంసూరు మండల రైతులకు పంటల ద్వారా అధిక ఆదాయం లభించే అవకాశముందని చెప్పారు.ఇటీవల కాలంలో వేంసూరు మండలం, కల్లూరుగూడెం పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు గణనీయంగా పెరిగాయని, దీనిపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల



ఎలాంటి కాలుష్యం కలగకుండా అత్యాధునిక సాంకేతికతను వినియోగించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.ఈ పామాయిల్ ఫ్యాక్టరీ వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని, రోజువారీ కూలీలకు కూడా ఉపాధి దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, త్వరలో వేంసూరు మండలానికి సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నీటి సరఫరా అందుబాటులోకి రానుందని, దీంతో వ్యవసాయ భూములు సస్యశ్యామలం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతుల తరఫున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టికి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అలాగే సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు వెల్ది జగన్ మోహన్ రావు, గంగాధర్ రావు, కుక్కపల్లి శ్రీను, ఫ్యాక్టరీ అధికారులు, మండల సర్పంచులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతరో జతర ముత్యాలమ్మ జాతర

### అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**అశ్వరావుపేట(కాకతీయ)మార్చి 18:**
అశ్వరావుపేట మండలం వినాయకపురం గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం అత్యంత వైభవంగా కొనసాగుతోంది.ఈ జాతరలో అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి పార్టీ బాధ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు జాతరకు విచ్చేసిన మెచ్చా నాగేశ్వరరావు, అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకుని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించి, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జాతర సందర్భంగా గ్రామంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మెచ్చా నాగేశ్వరరావును శాలువాతో ఘనంగా సత్కరించారు.ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి జాతరలు సంప్రదాయాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజల ఐక్యత, భక్తి, సంస్కృతి ప్రతిబింబించే ఈ ఉత్సవాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు జుజ్జూరి వెంకన్నబాబు, మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, కాసాని చంద్ర మోహన్, మోహన్ రెడ్డి, డాక్టర్ భుక్య ప్రసాద్, అశ్వారావుపేట పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపూర్ణ, వేదాంతపురం మాజీ సర్పంచ్ ప్రసాద్, తాటి ప్రదీప్ చంద్ర, మల్లాయిగూడెం మాజీ సర్పంచ్ నారం రాజ్ శేఖర్, కన్నమ్మ, దీవెన, ఆరేపల్లి గోవింద్, జీవన్, మోటూరి మోహన్, నవీన్, తుంపాటి రమేష్, వంశీ, నాగు, పండు తదితరులు పాల్గొన్నారు.



# దమ్మపేటలో సివిల్ సప్లై షాక్

### - హోటళ్లలో అక్రమ గ్యాస్ దందా బహిర్గతం

### - 36 సిలిండర్లు సీజ్!




**దమ్మపేట(కాకతీయ)మార్చి 18:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో గృహోపయోగ గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగంపై సివిల్ సప్లై అధికారుల మెరుపు దాడులు సంచలనం రేపాయి. నిబంధనలకు విరుద్ధంగా హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఇతర వ్యాపార సంస్థల్లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారనే పక్కా సమాచారంతో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో అనేక హోటళ్లలో వాణిజ్య అవసరాలకు గృహోపయోగ సిలిండర్లను వాడుతున్న దుస్థితి వెలుగులోకి వచ్చింది. మొత్తం 36 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అధికారులు సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ సబ్సిడీతో అందించే గ్యాస్‌ను ఇలా వ్యాపార అవసరాలకు వినియోగించడం తీవ్ర నిబంధనల ఉల్లంఘనగా అధికారులు పేర్కొన్నారు.అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ... గృహోపయోగ సిలిండర్లను కమర్షియల్ వినియోగానికి వాడటం వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వ్యాపారులపై నిత్యావసర వస్తువుల చట్టం సెక్షన్ 6ఏ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇకపై కూడా ఇలాంటి అక్రమాలను అరికట్టేందుకు తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. వ్యాపారులు తప్పనిసరిగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే వినియోగించాలి అని ఆదేశించారు.ఈ దాడులు సరైన సమయంలో జరిగాయని, గ్యాస్ దందాను అరికట్టేందుకు ఇది మంచి చర్య అని ప్రజలు అభినందిస్తున్నారు. కొంతకాలంగా హోటళ్లలో అక్రమ వినియోగం పెరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
దమ్మపేటలో వెలుగులోకి వచ్చిన ఈ ఘటనతో వ్యాపార వర్గాల్లో కలకలం రేగింది. అధికారులు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో ఇకపై నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టమవుతోంది.

## ఉగాది పచ్చడి విశిష్టత

### - ఆర్. శ్రీనివాస్





రాజుపాలెం:(కాకతీయ) మన తెలుగు రాష్ట్రాలు సంప్రదాయాలకు పెట్టింది పేరు వీరు జరుపుకునే ప్రతి పండుగకు
ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ముఖ్యముగా ఉగాది రోజున చేసే పచ్చడిలో కూడా ప్రత్యేకత ఉంటుంది.
ప్రధానంగా ఉగాది పచ్చడి - మధుర, ఆమ్ల, లవణ, కటు, తిక్త, కషాయి ఆరు రుచులతో కలిసిన
పానీయము. ఆయుర్వేద శాస్త్ర ప్రకారము ఆరు రుచులు కల్గిన ఆహారము మానవులు తీసుకున్నచోవారు (రోగ రహితులుగా) ఆరోగ్యవంతులుగా శతాయుషు కలవారిగా జీవించడానికి ఆయుర్వేద
శాస్త్రాలు మన పూర్వీకులు తెలిపినారు.
మనము ఉగాది పచ్చడి తీపి, పులుపు, లవణ, కారం, తిక్త, కషాయము కలగలిపి షడ్రుచుల సమ్మేళనము. దీనిని సుఖ దుఃఖ సమ్మిళితమైన మానవ జీవితానికి సంకేతంగా పెద్దలు, విజ్ఞులు పోలుస్తుంటారు. మానవులు సుఖాలకు పొంగిపోకుండా, దుఖాలకు కృంగి పోకుండా రెండింటిని సమానంగా స్వీకరించాలనేది దీనిలోని పరమార్ధము.
మానవులు పండుగ రోజున బ్రహ్మముహూర్తమునే నిద్రలేచి నువ్వులనూనెతో తలంటుకుని
ఉసిరిక పప్పు, పిండి లేదా పెసర పిండితో అభ్యంగపు స్నానం చేసి నూతన కాటన్ వస్త్రాలు (దుస్తులు)
ధరించాలి. తరువాత పరిగడపునే వేపపూత పచ్చడితో చేసిన నింబకుసుమ భక్షణం తినాలి. దీనివల్ల సర్వారిష్ట నివారణలతో పాటు వజ్రము వంటి శరీరము, దీర్ఘాయుషు ప్రాప్తిస్తుందని ఆయుర్వేద శాస్త్రము చెబుతుంది.మామిడి చిగురు, అశోక చెట్టు లేత చిగుళ్ళు, వేపపూవు, క్రొత్త బెల్లము, కొత్త చింతపండు పులుసు, మామిడి కాయముక్కలు, చెరుకుముక్కలు, ఇంగువను పొంగించి దీనిలో బెల్లము, సైందవ లవణము కొద్దిగా నూరి చింతపండు పటిక బెల్లము, వాము, జీలకర్ర తదితరాలను కలిపి మంచి పసుపుతో మెత్తగా నూరాలి. దీని అర తులము లేదా పావు తులము మోతాదులో పరిగడుపున సేవిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ఆరు రుచులు కలిగినది కావున అందరు సేవించి దీర్ఘాయుషు గలవారిగా జీవించాలని ఆయుర్వేద శాస్త్రము చెబుతుంది.
శీతాకాలము పూర్తయి వేసవి వచ్చే సమయం కావడంతో వాతావరణంలో సంభవించే మార్పులను శరీరం తట్టుకొనే విధముగా ఈ పచ్చడి (ఉగాది) కాపడుతుందని ఆర్. శ్రీనివాస్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి స్పష్టము చేస్తున్నారు.
సూచన:- ఈ ఆరు రసాల యొక్క ఉపయాగాలు ఇలా ఉంటాయి. కావున మీరు / ప్రజలు ఆయుర్వేద
వైద్యాధికారిని కలిసి విచారిఇచి వారు సూచనతో మీరు వాడుకోగలరు.

**ఉగాది - పచ్చడి - ఆరోగ్య రక్షణ**

దాక్టర్, ఆర్. శ్రీనివాస్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి
ఉగాది వచ్చడి - షడ్రుచుల - సమ్మేళనము - మానవుడి ఆరోగ్యానికి ఉగాది పచ్చడి ఎంతగానో మేలు చేస్తుంది. పండుగనాడే కాకుండా ప్రతిరోజు తీసుకుంట చాలా రకాల వ్యాధుల నుండిరక్షించుకోవచ్చును. ప్రపంచములో ఏ ఆహార పానీయములో
దొరకని వద్రుచుల పానీయమే (ఉగాది) తెలుగు రాష్ట్రాలలో ఉగాది పచ్చదిలో లభ్యమవుతుంది. ఉగాది వచ్చడి మనకు లభించడము
అదృష్టంగా భావించాలి. షద్రుచులు - అమృత రుచులు.
షద్రుచులు - ఆరు రుచులు - అమృత పానీయము:

1.మధుర రసము - తీపి - బెల్లము
2.ఆమ్ల రసము - పులువు - చింతపండు
3.లవణ రసము - లవణం - ఉప్పు
4. కటు రసము - కటువు కారము - ఓమ
5. తిక్తరసము - చేదు - వేప పువ్వు
6. కషాయ రసము - మామిడి పిందెలు

మన ఆయుర్వేదములో షడ్రుచుల ఉపయోగాలు:
1.మధుర రసము - తీపి - బెల్లము : బెల్లము మనసును ఆహ్లాదపరుస్తుంది.
ఎ) ఒక రోజుకు సరిపడే విటమిన్స్, మినరల్స్, పొటాషియం లభిస్తాయి.
బి) దగ్గు, అజీర్తి, అలర్జీ, మలబద్ధకాన్ని నివారిస్తుంది. శరీర బరువువు తగ్గిస్తుంది.
2. ఆమ్ల రసము - పులుపు - చింతపండు : జీర్ణశక్తిని పంపొందిస్తుంది.
ఎ) విరోచన కారిగా పనిచేస్తుంది.
బి) జీర్ణాశయములోని వ్యర్థాలను బయటికి పంపిస్తుంది.
3.లవణ రసము - ఉప్పు: రుచిని కల్గిస్తుంది ఆహార పదార్థాలకు.
ఎ) హైపోనెట్రిమియా రాకుండా నివారిస్తుంది.
బి) శరీరంలో ఎలక్ట్రొలైట్స్‌ను బ్యాలెన్స్‌గా ఉంచుతుంది.
4. కటువు కారము - ఓమ : వాము కారంగా ఉండి ఆకలిని కల్గిస్తుంది.
ఎ) జీర్ణ వ్యవస్థను కాపాడుతుంది.
బి) రాకుండా కాపురుతంది. పీచు పదార్థము, మినరల్స్, విటమిన్స్ అధికంగా ఉంటాయి.
సి) యో బ్యాక్టీరియా, యాంటీ ఫంగల్‌ను నిపారిస్తుంది. న్స
డి) ఆస్తమా, దగ్గు శ్వాస సంబంధమైన వ్యాధులు రాకుండా కాపాడుతుంది.
ఇ) విరేచనాలను, కట్టడి చేయడానికి, ఎముకుల, కీళ్ల నొప్పులు నివారిణిగా పనిచేస్తుంది.
5. తిక్త-చేదు- వేపపువ్వు: వేప కడుపులోని క్రిములను నాశనం చేస్తుంది.
ఎ)రక్త శుద్ధికి తోడ్పడుతుంది.
బి) అనేక రకాల చర్మ వ్యాధులు రాకుండా కాపాడుకుంది.
సి) దీనిని పొడర్‌గా చేసి గాయాల పైన చల్లితే తొందరగా మానుతాయి (తగ్గుతాయి).
6. కషాయ రసము - ఒగరు (మామిడి పిందెలు) : ఇందులో పీచు వదార్థము ఎక్కువగా ఉండడంతో పాటు ఒగరు గుణము కూడా ఉంటుంది.
ఎ) శరీరములో పేరుకుపోయిన మలినాన్ని బయటకు పంపించి మలబద్ధకం రాకుండా చేస్తుంది.
బి) పెద్ధ ప్రేగు క్యాన్సర్ రాకుండా కాపుడుతుంది.
సి) విరేచణాలు, రక్త విరేచణాలను అరికడుతుంది.
డి) సన్నగా (బక్కపలచని వారు) పాలల్లోగాని, బెల్లంతోగాని తీసుకుంటే లావు అవుతారు.
'సూచన:- ఈ ఆరు రసాల యొక్క ఉపయాగాలు ఇలా ఉంటాయి. కావున మీరు / ప్రజలు ఆయుర్వేద వైద్యాధికారిని కలిసివిచారించి వారు సూచనతో మీరు వాడుకోగలరు.
సెల్ : 9440611107

## ఇంటిపన్ను మరియు పన్నేతర బకాయిలపై ఎంపీడీఓ ప్రత్యేక దృష్టి

**పుల్లలచెరువు (కాకతీయ)మార్చి 18**




మార్కాపురం జిల్లా, పుల్లలచెరువు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి పన్ను మరియు పన్నేతర, పన్నులబకాయిల వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగాలంటే ప్రజలు తమ పన్నులను సమయానికి చెల్లించాల్సిన అవసరం ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియదాస్(ఎంపీడీఓ) తెలిపారు.ఈ సందర్భంగా పుల్లలచెరువు గ్రామంలోని పలు గృహాలను ఎంపీడీవో మరియ దాస్ అధికారుల తో కలిసి స్వయంగా సందర్శించి, గృహ యజమానులతో, వ్యాపారం యజమానులు తో మాట్లాడారు. ఇంటి పన్నులు చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, గ్రామ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల మెరుగుదల, శుభ్రత కార్యక్రమాలు వంటి అంశాలు పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతోనే సాధ్యమవుతాయని ప్రజలకు వివరించారు.
ఇంకా దీర్ఘకాలంగా బకాయిలుగా ఉన్న ఇంటి పన్నులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని, త్వరలోనే బకాయిలు ఉన్న గృహాలకు నోటీసులు జారీ చేసి వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేస్తామని అధికారులు తెలిపారు. పన్నులు చెల్లించకుండా ఆలస్యం చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి, శుభ్రత, వీధి దీపాలు, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఇంటి పన్నులు చెల్లించాలని అధికారులు గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) మరియ దాస్ తో పాటు పంచాయతీ సెక్రెటరీ నలగాటి ఆత్మా నాయుడు, అసిస్టెంట్ మున్నా, వెల్ఫేర్ అసిస్టెంట్ వీరయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు

## జిల్లా సర్పంచుల సంఘానికి కొత్త సారథి

### -- గుగులోతు శివరాం నాయక్‌కు ఘన సన్మానం


**భద్రాచలం(కాకతీయ)మార్చి 18:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాజకీయ, గ్రామీణ పరిపాలన రంగాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. జిల్లాలోని సర్పంచుల సమావేశంలో సారపాక గ్రామ సర్పంచ్ గుగులోతు శివరాం నాయక్‌ను జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషంగా నిలిచింది.
నిన్న భద్రాచలం పట్టణంలో నిర్వహించిన సర్పంచుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోగా, ఆయన నాయకత్వంపై సర్పంచులంతా ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారంలో శివరాం నాయక్ అనుభవం, కృషిని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఈరోజు సారపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐటీసీ కార్మిక సంఘం (టిఎన్టియుసి) మరియు మిత్రపక్షాల నాయకులు శివరాం నాయక్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన ఆయనకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా సర్పంచుల సమస్యలను సమర్థంగా పరిష్కరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, ఐటీసీ టిఎన్టియుసి అధ్యక్షుడు కనకమెడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదరామ కోటి రెడ్డి, నాయకులు జీవన్ రెడ్డి, కరి రాజేంద్రప్రసాద్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.జిల్లా సర్పంచుల సంఘానికి శివరాం నాయక్ నాయకత్వం రావడంతో గ్రామస్థాయి పాలనకు మరింత బలమైన దిశ లభిస్తుందని స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## రైతు ఉత్సవాలకు జోష్ నింపిన తుమ్మల...

### అసెంబ్లీ నుంచే భారీ ఆహ్వాన యాత్ర!

**ఖమ్మం(కాకతీయ)మార్చి 18:**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారనున్న నర్మెట్ట రైతు ఉత్సవాలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా అసెంబ్లీలోనే ప్రత్యేక ఆహ్వాన కార్యక్రమం చేపట్టి రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నిలిచారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రి తుమ్మల, ప్రముఖ నేతలు కేటీఆర్,



హరీష్ రావులను కలిసి రైతు ఉత్సవాలకు ఆహ్వానం అందజేశారు. అదేవిధంగా శాసనసభ సభ్యులందరినీ వ్యక్తిగతంగా ఆహ్వానిస్తూ కార్యక్రమానికి ప్రాధాన్యతను తెలియజేశారు.ఇదిలా ఉండగా, అసెంబ్లీ స్పీకర్‌ను ఆయన చాంబర్‌లో కలిసిన మంత్రి తుమ్మల, ఉత్సవాలకు హాజరు కావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. అంతేకాకుండా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను స్వయంగా కలిసి నర్మెట్టలో జరగనున్న ఈ మహోత్సవానికి ఆహ్వానం అందించడం విశేషంగా మారింది. రైతు ఉత్సవాల విశేషాలు:నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సమీపంలో ప్రారంభం మార్చి 19 సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానుంది.మార్చి 22 వరకు కొనసాగింపు,రైతుల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు ఈ ఉత్సవాలు రైతులకు సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించే వేదికగా నిలవనున్నాయి.మంత్రి తుమ్మల చేపట్టిన ఈ విస్తృత ఆహ్వాన యాత్రతో నర్మెట్ట రైతు ఉత్సవాలు రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో కూడా ప్రాధాన్యత సంతరించుకునే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మేడ రఘునాథ్ రెడ్డి


నందలూరు(కాకతీయ) మార్చి 18: రాష్ట్రపతి భవన్ లో రాజ్యసభ సభ్యులు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన గ్రూప్ ఫోటో సెషన్ లో పాల్గొన్న భారత ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్ సి. పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు రాజ్యసభ సభ్యులు ఎంపీమేడా రఘునాథ రెడ్డి ఇతర పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు రైతులకు భరోసా

## - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు





**రాజంపేట (కాకతీయ) మార్చి 18:**
అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.

రాజంపేట మండలం పెద్దకారంపల్లె గ్రామం నందు బుధవారం పర్యటిస్తూ,"అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ క్యాంపెయిన్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రైతుల సంక్షేమం మరియు అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అంతేకాకుండా "అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ " ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందించి వారి వ్యవసాయ ఖర్చులకు తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. అంతకుముందు పంట పొలాలలో వ్యవసాయం చేస్తున్న రైతులు దగ్గరికి స్వయంగా వెళ్లి వ్యవసాయ పనులపై ఆరా తీసి నాయకులతో కలిసి కరపత్రాలను చమర్తి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన లక్ష్మీనారాయణ

**రాజంపేట (కాకతీయ) మార్చి 18 :**



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను రాజంపేట నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని టిడిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. నేడు వికలాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప మనసుకు నిదర్శనం అని అన్నారు. ఈ ఉగాది పండుగ ప్రజలందరిలో సంతోషం నింపాలని ప్రతి పనిలో అందరికీ విజయం కలగాలని ఆయన కోరారు.

## రాజు హై స్కూల్ లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

### - సంప్రదాయ దుస్తులతో సందడి చేసిన విద్యార్థులు

**రాజంపేట (కాకతీయ) మార్చి 18:**



రాజంపేట పట్టణం నూనెవారిపల్లె లో, వెంకటపల్లె రోడ్డులో ఉన్న రాజు హై స్కూల్ మొదటి, రెండవ బ్రాంచ్ లలో బుధవారం ముందస్తు ఉగాది వేడులను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆది దేవుడు, విఘ్నాలు తొలగించే వినాయక స్వామికి విశేషంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా రాజు హై స్కూల్ సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, మొదటి బ్రాంచ్ హెచ్ఎం వి.మోహన్ రెడ్డి, రెండవ బ్రాంచ్ హెచ్ఎం గోళ్ల బాలగంగాధర్, ఏఓ మల్లారెడ్డి లు ఉగాది విశిష్టతను తెలియ చేశారు. తెలుగువారికి నూతన సంవత్సరం అయిన ఉగాది పండుగను విద్యార్థులు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. పరాభవ నామ సంవత్సరంలో విద్యార్థులందరికీ మంచి జరిగి ప్రతి విద్యార్థి చదువులో రాణించాలని ఆకాంక్షించారు. ఉగాదిని పురస్కరించుకొని పలువురు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో సందడి చేశారు. ఈకార్యక్రమంలో రాజు హై స్కూల్ మొదటి బ్రాంచ్ లోయర్ సెక్షన్ ఇంచార్జ్ హబీబ్, రెండవ బ్రాంచ్ అగ్రిగేటర్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి

**నందలూరు (కాకతీయ) మార్చి 18:**



నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె,రైల్వే కమ్యూనిటీ హాల్ నందు బుధవారం నల్లతిమ్మయపల్లి , గంగయ్య రెండవ కుమారుడు వివాహ వేడుకలో వైఎస్ఆర్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు , రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నల్ల తిమ్మాయపల్లె సర్పంచ్ గీతాల,నరసింహారెడ్డి,స్థానిక వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోటికింద పల్లిలో డ్రైనేజ్ వాటర్ సమస్యను తీర్చిన రాజశేఖర్ రాయల్

**రాజంపేట (కాకతీయ) మార్చి 18:**



రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లి పంచాయతీ బోటీ కిందపల్లెలో డ్రైనేజ్ వాటర్ సమస్య తో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుండడంతో సమస్యపై స్పందించిన చింతరాజు పల్లె పంచాయతీ అధ్యక్షుడు రాసాల జయచంద్ర నాయుడు ఒంటిమిట్ట వైసీపీ ప్రచార విభాగ అధ్యక్షుడు అప్పన్న గారి రాజశేఖర్ రాయల్ సొంత నిధులతో డ్రైనేజ్ వాటర్ సమస్యను తీర్చినట్లు వారు తెలిపారు, దీంతో గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## చింతగుంపల్లిలో రైతన్నా మీకోసం కార్యక్రమం



పీ. సీ పల్లి (కాకతీయ ) మార్చి 18:రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిస్టాత్మకంగా పవేశపెట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమం మండలం లోని చింతగుంపల్లి పంచాయతీలో జరిగింది.రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా కొంత మంది రైతులను కలసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతులు కి అందించే సంక్షేమ పథకాలు గురించి వివరించి రైతులు తక్కువ పెట్టుబటి తో ఎక్కువ లాభాలు పొందాలని దానికి తగ్గ సూచనలు సలహాలు స్థానిక వ్యవసాయ అధికారులు ను అడిగి తెలుసుకోవాలని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ బ్యాంకు డైరెక్టర్ ఉండేల పిచ్చిరెడ్డి తెలుగుదేశం నాయకులు రామారావు ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ వ్యవసాయ సచివాలయం సిబ్బంది ఖాదర్ బాషా మాల్యాద్రి స్థానిక రైతులు పాల్గొన్నారు

## పేకాట రాయుళ్ల అరెస్టు

### - 7820 రూపాయలు స్వాధీనం: ఎస్ ఐ

**నందలూరు (కాకతీయ) మార్చి 18:**



నందలూరు మండలంలోని టంగుటూరు గ్రామానికి తూర్పు దిశన కంపచెట్ల వద్ద 9 మంది పేకాట రాయుళ్లను పట్టుకొని వారిని అరెస్టు చేసి వారి దగ్గర నుంచి 7820 రూపాయలునగదు 52 పేకాట ముక్కలను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐమల్లికార్జున రెడ్డి తెలిపారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం

### - నందలూరువైద్యాధికారి డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో

**నందలూరు (కాకతీయ) మార్చి 18:**



నందలూరుమండలం ఆడపూరు సచివాలయం పరిధిలోని దిగువ హరిజనవాడ గ్రామంలో నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కార్తిక్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గత మూడురోజులుగా గ్రామములోని ప్రజలు జ్వరాలతో బాధపడడం సంబంధిత ఆరోగ్య సిబ్బంది గుర్తించి అరగ్యశిబిరం నిర్వహించినట్లు డాక్టర్ తెలిపారు ఈ ఆరోగ్య శిబిరానికి 25 మంది జ్వరాలతో,ఒళ్ళునొప్పులతో, కీల్లనొప్పులతో హాజరై చికిత్స తీసుకున్నారు ప్రజలకు దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి, దోమల నివారణ గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సి. హెచ్ ఓ వెంకట నారాయణ, హెల్త్ అసిస్టెంట్ మధుసూదన్ రెడ్డి, ఎమ్ ఎల్ హెచ్ పి సబిత, ఏ ఎన్ ఎమ్ శాంతకుమారి వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

## ఈనెల 24న మండల సర్వసభ్య సమావేశం

### - ఎంపీడీవో కేఆర్ ఎం ప్రసాద్



నందలూరు (కాకతీయ) మార్చి 18: ఈనెల 24న మండల సర్వ సభ సమావేశం స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మేడ విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు ఈ సమావేశమునకు మండల పరిషత్ నియోజకవర్గ, జిల్లా పరిషత్ నియోజకవర్గ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు మండలంలోని అన్ని శాఖ అధికారులు 24వ తేదీన ఉదయం 10:30 గంటలకు సభ్యులు అధికారులు సమావేశానికి హాజరు కావాలని ఆయన తెలిపారు ఈ సమావేశానికి మండల జిల్లా ప్రాదేశిక సభ్యులు సర్పంచులు తమ గుర్తింపు కార్డులతో ఆయా శాఖల నివేదికలతో హాజరుకావాలని ఆయన తెలిపారు, అధికారులు మీయొక్క శాఖ యొక్క నివేదికలను 21వ తేదీ లోపు ఎంపీడీవో కార్యాలయానికి పంపవలసిందిగా ఎంపీడీవో కె ఆర్ ఎం ప్రసాద్ తెలియజేశారు.

## అనారోగ్యాలతో మృతి చెందిన బత్తల సుబ్బరాయుడు కు ఆర్థిక సహాయం అందించిన రాజంపేట అతికారి కృష్ణ

**నందలూరు (కాకతీయ) మార్చి 18:**



అనారోగ్యాలతో మృతి చెందిన మృతి చెందిన బత్తల వెంకటసుబ్బయ్య (40) కుటుంబ సభ్యులకు మానవత్వంతో రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని ఎగువపేట రత్న సభాపతి నగర్ నందు నివాసమున్న బత్తల వెంకటసుబ్బయ్య, డ్రైవర్ గా పనిచేస్తూ ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగించేవాడు గత కొంతకాలంగా అనారోగ్యాల కరణాల తిరుపతి, బత్తలపల్లి, కడప రిమ్స్ వైద్యశాలలో వైద్య చికిత్సలు చేయించుకున్నాడు మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తిరుపతి రుయా వైద్యశాలలో చికిత్స సేవలు అందుకుంటూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు చరవాణి ద్వారా జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్ష అతి కారి కృష్ణ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అనారోగ్యంతో బత్తల వెంకటసుబ్బయ్య మృతి చెందడం చాలా బాధాకరమని మీ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటా అని తెలిపారు,అతి కారి కృష్ణ ఆదేశాలతో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ షేక్ మహబూబ్ బాషా ( బాబి ) షేక్ సలీం, తదితరులు పాల్గొన్నారు

## నేడు టీటీడీ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**రాజంపేట (కాకతీయ) మార్చి 18:**
తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం ఉదయం 10 గంటల నుండి ఉగాది వేడుకలను నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ తలిశెట్టి రమేష్, కార్య నిర్వహణ అధికారి సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ డాక్టర్ టి. గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ వేదపండితులు యతిరాజం హరినాథ్ శర్మ ఉగాది పంచాంగ శ్రవణం చేస్తారన్నారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం ఉంటుందని వారు పేర్కొన్నారు. భక్తులు విరివిగా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## రాజంపేట ప్రాంతీయ వైద్యశాలను సందర్శించిన రాష్ట్ర నాణ్యతా బృందం

**రాజంపేట (కాకతీయ) మార్చి 18:**



రాష్ట్ర నాణ్యత బృందం అయిన జనార్ధన్ మరియు వినయ్ లు బుధవారం విజయవాడ నుండి రాజంపేట ప్రాంతీయ వైద్యశాలను సందర్శించారు. ఆసుపత్రి నిర్వహణతో పాటు పలు రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలో అందించే సేవలు, పారిశుద్ధ్యం పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్ త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ పి.వి.ఎన్ రాజు, డాక్టర్ అనిల్ కుమార్ తో పాటు వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయలో సత్తా చాటిన రెయిన్బో స్కూల్ విద్యార్థులు

### - జిల్లాలో 1., 8., 10 వ ర్యాంకులు సాధించిన విద్యార్థులు

**రాజంపేట (కాకతీయ) మార్చి 18:**








2026-27 విద్యా సంవత్సరానికి గాను జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షల్లో రాజంపేట పట్టణంలోని రెయిన్బో స్కూల్ విద్యార్థులు 1., 8., 10 వ ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారని కరస్పాండెంట్ సన్నపనేని రవీంద్రనాయుడు తెలియజేశారు. ఎస్.తనుష్ 100 కు 100 మార్పులు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవగా, పి.జయంతి 8 వ ర్యాంకు, ఎన్. సాయి కుశాల్ 10 వ ర్యాంకులు సాధించినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో పోటీ పరీక్షలను సైతం ఎదుర్కొనే విధంగా విద్యార్థులకు చిన్నతనం నుండే తర్ఫీదును ఇస్తామని తెలిపారు. ఈ ర్యాంకులు సాధించడానికి కృషి చేసిన పాఠశాల ఇంచార్జి ఎస్.ఆషిఫా మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు ఉపాధ్యాయుడు తోట శ్రీనాధ్ బాబు పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల

**రాజంపేట (కాకతీయ) మార్చి 18 :**





రాజంపేట మండలం బోయినపల్లి గ్రామనివాసి ప్రముఖ న్యాయవాది, బిజెపి నేత తోట శ్రీనివాస్ ధీరజ్ తండ్రి మన్నూరు హై స్కూల్ లో తెలుగు ఉపాధ్యాయులు తోట శ్రీనాధ్ బాబు ఆకస్మికంగా మృతి చెందగా బుధవారం వారి పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

6
19 గురువారం మార్చి 2026
కాకతీయ
తిరుపతి

## నేడు పోలేరమ్మ తల్లి తిరుణాళ్ల

సంతమాగులూరు(కాకతీయ):

సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే పోలేరమ్మ తల్లి తిరుణాళ్ల గురువారం భక్తి, శ్రద్ధలతో జరగనుంది. గ్రామ దేవత పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక పుష్పాలంకరణలతో శోభాయమానంగా అలంకరించి, వేదమంత్రాల నడుమ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. భక్తులు మొక్కులు తీర్చుకుంటూ అమ్మవారి కృపాకటాక్షం కోసం ప్రార్థనలు చేయనున్నారు.

సుమారు 5,000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు, కోలాటాలు, భజనలు, హరినామ సంకీర్తనలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తిరుణాల సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోగా, భక్తి, సంప్రదాయం, ఐక్యతకు నిదర్శనంగా ఈ వేడుకలు నిలవనున్నాయి.



# అద్దంకిలో 'దివ్యాంగ శక్తి' పథకానికి శ్రీకారం

**-ప్రభుత్వ సంకల్పంతో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం -సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు**





అద్దంకి(కాకతీయ):

ప్రకాశం జిల్లా అద్దంకిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'దివ్యాంగ శక్తి' పథకాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమానికి ఈ పథకం ద్వారా వారికి సమాన హక్కులు కల్పిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వరగాని పద్మావతి జెండా ఊపి దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత బస్సును ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, గతంలో ఎన్నడూ లేని విధంగా దివ్యాంగుల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం ఇదేనని, సామాజిక న్యాయ సాధనలో ఇది మరో ముందడుగు అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీచరణ్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, మండల అభివృద్ధి అధికారి వరూధిని, ఆర్టీసీ డిపో మేనేజర్ రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. అద్దంకి ఆర్టీసీ డిపోలో దివ్యాంగుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, గొట్టిపాటి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలతో పాటు దివ్యాంగులకు కూడా ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించటం ఎంతో ఆనందంగా ఉందని కండక్టర్ బిల్లా సుధాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దివ్యాంగులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి మద్దతు తెలిపారు.

## అద్దంకిలో మధ్యాహ్నం నుండి వాతావరణంలో ఆకస్మిక మార్పు

అద్దంకి(కాకతీయ):



అద్దంకి ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం నుంచి వాతావరణంలో ఆకస్మిక మార్పులు చోటుచేసుకున్నాయి. మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎండ తీవ్రంగా ఉండగా, అనంతరం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకొని వాతావరణం చల్లబడింది. అనంతరం పలుచోట్ల వర్షపు జల్లులు కురిశాయి. సంతమాగులూరు, బల్లికురవ, కొమ్మాలపాడు తదితర ప్రాంతాల్లో చిరుజల్లులు నమోదయ్యాయి. ఈ జల్లులతో మిర్చి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో ఎండబెట్టిన మిర్చి కాయలు ఉండటంతో తేమ పెరిగి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. అలాగే పొగాకు తోటల్లో కోతకు సిద్ధమైన పంటపై కూడా ప్రభావం పడే అవకాశముందని పేర్కొన్నారు. ప్రస్తుతం పడిన చిరుజల్లులతో పెద్దగా నష్టం జరగలేదని, అయితే వర్షం ఉధృతంగా కురిస్తే రైతులకు భారీ నష్టం సంభవించే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, ఈ వర్షం వల్ల పశుగ్రాసం, కూరగాయల పంటలకు కొంత మేలు జరుగుతుందని కొందరు రైతులు అభిప్రాయపడుతున్నారు.

## నాయుడుపేటలో జాతర కోలాహలం షురూ

**.. వైభవంగా శ్రీ శ్రీశ్రీ పోలేరమ్మ తల్లి 'మొదటి చాటింపు'!**

**- అమ్మవారి పుట్టినింటి నుండి అత్తగారింటికి.. భక్తిశ్రద్ధలతో శ్రీ.శ్రీ.శ్రీపోలేరమ్మ తల్లి మట్టి ప్రతిమ ఊరేగింపు.**

**- మే 5, 6 తేదీల్లో శ్రీ శ్రీపోలేరమ్మ జాతర మహోత్సవం**

నాయుడుపేట (కాకతీయ)మార్చి 18:

నాయుడుపేట పట్టణ ఆరాధ్యదైవం, భక్తుల కల్పవల్లి శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవాలకు అంకురార్పణ జరిగింది. జాతర కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా 'మొదటి చాటింపు' నిర్వహించారు. ఈ వేడుకతో నాయుడుపేట పట్టణమంతా ఒక్కసారిగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.



పుట్టినింటి నుండి అత్తగారింటికి:
సంప్రదాయం ప్రకారం.. మొదటగా అమ్మవారి పుట్టినిల్లయిన కుమ్మరి వీధి నుండి శ్రీ పోలేరమ్మ తల్లి మట్టి ప్రతిమను భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. శెట్టిపల్లి వారి వీధిలోని అత్తగారింటికి అమ్మవారిని చేర్చి, ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం మార్కెట్ రోడ్డు మార్గంలో కుంభం పోసి, గ్రామ పెద్దలు, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరగా మార్కెట్ సమీపంలోని వారధి వద్ద అమ్మవారి మట్టి విగ్రహాన్ని నిమజ్జనం చేయడంతో మొదటి సాటింపు ఘట్టం ముగిసింది.

**మే 5, 6 తేదీల్లో జాతర సంబరం**

దేవాదాయ శాఖ ఈవో నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ఏడాది మే 5 మరియు 6 తేదీల్లో శ్రీ పోలేరమ్మ తల్లి జాతరను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి చాటింపుతోనే పట్టణంలో జాతర సందడి మొదలైందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, విన్నమాల పేదకాపు అరవభూమి శ్రీనివాసులు రెడ్డి, ఆలయ నిర్మాణ వారసులు నల్లబోతుల రామారావు, చైర్మన్ నానబాల సుబ్బారావు, గ్రామ పెద్దలు ఆకుల కుబేరు మణి, విన్నమాల గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాయుడుపేట లో 'ట్రాఫిక్' సవాల్

**- పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా మారని రక్షణ వ్యవస్థ!**

**- మేనకూరు సెజ్, పారిశ్రామిక విస్తరణ.. పట్టణ రహదారులపై వాహనాల రద్దీ:**

**నియంత్రణలో పోలీసుల వైఫల్యం**

నాయుడుపేట (కాకతీయ) మార్చి 18:



నాయుడుపేట పట్టణం ఒకప్పుడు కేవలం ఒక సాధారణ ప్రాంతం, కానీ నేడు మున్సిపాలిటీగా ఎదిగి జనాభా పరంగా, పారిశ్రామికంగా ఎంతో విస్తరించింది. మేనకూరు సెజ్ మరియు ఇతర ప్రాంతాల నుంచి వలస కూలీల రాకతో పట్టణం రద్దీగా మారింది. అయితే, ఈ మార్పుకు అనుగుణంగా పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థ మాత్రం మెరుగుపడకపోవడం గమనార్హం.పారిశ్రామిక విస్తరణ - ట్రాఫిక్ పై ఒత్తిడి పెరిగిపోవడం నాయుడుపేట చుట్టుపక్కల ఉన్న పరిశ్రమల వల్ల భారీ వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగాయి. ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న వలస కూలీల వల్ల వాహనాల సంఖ్య పెరిగి ప్రధాన రహదారులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. అయినప్పటికీ, భారీ వాహనాల రాకపోకలకు సంబంధించి ఎటువంటి ప్రత్యేక సమయపాలన అమలు కాకపోవడం ట్రాఫిక్ సమస్యను మరింత జటిలం చేస్తోంది. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు గాను ఒక ప్రత్యేక పోలీస్ టీంను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిఐ మరియు ఎస్ఐ ఈ తీవ్రమైన సమస్యపై దృష్టి సారించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా పదవ తరగతి పరీక్షల సమయంలో విద్యార్థులు గంటల తరబడి ట్రాఫిక్ లో చిక్కుకు పోవడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. నివారణ చేపట్టాలని పట్టణ కేంద్రంలో ఎక్కడ చూసినా రోడ్లపై వాహనాలు నిలిపివేయడం, భారీ వాహనాలు ఇష్టారాజ్యంగా ప్రవేశించడం వంటి అంశాలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపాలిటీ హోదాకు తగ్గట్లుగా నాయుడుపేట లో అత్యాధునిక ట్రాఫిక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## చెరువులో మునిగి మహిళ మృతి: నెలబల్లి లో విషాదం

దొరవారిసత్రం (కాకతీయ) మార్చి 18



దొరవారి సత్రం మండలం నెలబల్లి గ్రామంలో బుధవారం ఒక విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానిక చెరువులో మునిగి గ్రామానికి చెందిన వాగ్యాల లతమ్మ (62) అనే మహిళ మృతి చెందారు.స్థానికుల సమాచారం మేరకు, లతమ్మ మంగళవారం బట్టలు ఉతికేందుకు గ్రామానికి సమీపంలోని రెడ్డి చెరువు వద్దకు వెళ్లారు. బట్టలు ఉతుకుతున్న క్రమంలో కొన్ని దుస్తులు నీటిలో జారి కొట్టుకుపోతుండగా, వాటిని పట్టుకునే ప్రయత్నంలో ఆమె నీటిలోకి మరింత ముందుకు వెళ్లారు. ఆ సమయంలో కాలు జారడంతో ఆమె లోతైన నీటిలోకి వెళ్లిపోయారు. ఈ ప్రమాదంలో ఆమె ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందారు. గ్రామంలో ఎంతో సౌమ్యురాలిగా పేరున్న లతమ్మ హఠాన్మరణంతో నెలబల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## వికలాంగులకు 'ఉచిత' వరప్రదాయిని

**- సూళ్లూరుపేటలో బస్సు సర్వీసులను ప్రారంభించిన ఆర్డీవో!**

**- అలుపెరగని అభివృద్ధి.. హామీ ఇవ్వని సంక్షేమం**

**: సీఎం చంద్రబాబు పాలనపై..**

**- ఏఎంసీ చైర్మన్ రమేష్ ప్రశంసలు.**

**- దివ్యాంగుల ప్రయాణం ఇక సాఫీ.. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం షురూ!**

**- శ్రీశక్తికి తోడుగా దివ్యాంగులకు ఉచిత ప్రయాణం**

**- సూళ్లూరుపేట ఆర్టీసీ ప్రాంగణం లో పండుగ వాతావరణం**

సూళ్లూరుపేట (కాకతీయ) మార్చి 18:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం దిశగా మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని 40 శాతం అంతకంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్న దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన నేపథ్యంలో, బుధవారం సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఈ సేవలను ఆర్డీవో అధికారికంగా ప్రారంభించారు.

**జెండా ఊపి ప్రారంభించిన ఆర్డీవో:**



ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఆర్డీవో జెండా ఊపి దివ్యాంగుల ఉచిత బస్సు సర్వీసులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం ఒక గొప్ప వరం అని, ఇది వారి ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని పేర్కొన్నారు.

**ప్రభుత్వ నిర్ణయంపై హర్షం:**

ఏఎంసీ చైర్మన్ ఆకుతో రమేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరగకుండా శ్రమిస్తున్నారని కొనియాడారు. మేనిఫెస్టోలో లేని హామీలను కూడా ప్రజా సంక్షేమం దృష్ట్యా అమలు చేస్తూ చంద్రబాబు గారు తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారని తెలిపారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ ఇప్పటికే విజయవంతంగా సాగుతున్న 'శ్రీ శక్తి' మహిళల ఉచిత బస్సు సర్వీసుల తరహాలోనే, దివ్యాంగులకు కల్పించిన ఈ సౌకర్యం కూడా అద్భుతమైన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గోపీనాథ్ రెడ్డి, ఎంపీడీవో మురళి, వెంకటేష్ యాదవ్, కొండూరు సుధాకర్ రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## అద్దంకి నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

అద్దంకి(కాకతీయ):



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని అద్దంకి నియోజకవర్గ ప్రజలకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు అభిమానులకు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో, ఉగాది పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి లాగానే, ప్రజల జీవితాల్లో సుఖదుఃఖాలు సమతుల్యంగా మారి చివరికి సంతోషం, శాంతి చేకూరాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజల ప్రతి ఇంటిలో సిరిసంపదలు వెల్లివిరియాలని, పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉగాది వేళ చెంగాళమ్మ చెంత భక్తులకు కష్టాలు రాకూడదు

**- అమ్మవారి సన్నిధిలో ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశం.**

**- శ్రీ చెంగాళమ్మ ఆలయంలో ఉగాది సందడి.. ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన.**

**- తీర్థ ప్రసాదాల పంపిణీలో లోపాలు ఉండకూడదు:**

**- ఆలయ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ సూచనలు.**

సూళ్లూరుపేట (కాకతీయ)మార్చి 18:



తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని, సూళ్లూరుపేటలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ బుధవారం పరిశీలించారు. పండగ రోజున ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు.



భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సూచనలు:
ఆలయ ప్రాంగణమంతా కలియతిరిగిన ఎమ్మెల్యే.. క్యూ లైన్లు, తాగునీరు మరియు ప్రసాద వితరణ కేంద్రాలను పరిశీలించారు. ఉగాది సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని, వారికి అమ్మవారి దర్శనం సులభంగా అయ్యేలా చూడాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా తీర్థ ప్రసాదాల పంపిణీలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
అమ్మవారి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సరంలో శుభం కలగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) ప్రసన్నలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, తిరుమూరు సుధాకర్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నేతలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అద్దంకి ఆరోగ్య రథం లోగోను ఆవిష్కరించిన జగన్

**-ప్రజల ఆరోగ్యమే అద్దంకి అభివృద్ధికి నాంది- చింతలపూడి అశోక్ కుమార్**

అద్దంకి(కాకతీయ):



అద్దంకి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మరో ముఖ్యమైన ముందడుగు పడింది. వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా "అద్దంకి ఆరోగ్య రథం" లోగో ఆవిష్కరణ జరగడం ప్రాంతంలో సంతోషాన్ని నింపింది.గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ ఆరోగ్య రథం ఆశాకిరణంగా మారనుంది. నాణ్యమైన వైద్య సేవలను గ్రామాలలో గడప గడపకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ రథం ద్వారా వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్సలు అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పేదలు, దూర ప్రాంతాల ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ప్రజల ఆరోగ్యం బలపడితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా ఈ కార్యక్రమం కీలకపాత్ర వహిస్తుందని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు. అద్దంకిలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

కాకతీయ
అనంతపురం - శ్రీ సత్యసాయి
7
19 గురువారం మార్చి 2026

## నవోదయ ప్రవేశ పరీక్షలో విజన్ విద్యార్థిని ప్రతిభ

యాడికి (కాకతీయ) మార్చి 18

జవహర్ నవోదయ విద్యాలయ సమితి నిర్వహించిన 6వ తరగతి ప్రవేశ పరీక్షలో యాడికి మండల కేంద్రానికి చెందిన గంగ శేఖర్ రెడ్డి కుమార్తె ఇషానా రెడ్డి 93.75 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అడ్మిషన్ పొందిందని కరస్పాండెం ట్ విశ్వనాథ్ బుధవారం తెలిపారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయ ప్రవేశ పరీక్షలో దాదాపు పది మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించినప్పటికీ, సీట్లు పరిమితంగా ఉండటంతో కొంతమందికి అడ్మిషన్ లభించలేదని తెలిపారు.అనంతరం ఇషానా రెడ్డి అభినందించి,కుమార్తెను ప్రోత్సహించిన గంగ శేఖర్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమం లో విజన్ ఉపాధ్యాయులు అమర్, శేఖర్, కోటి, విద్యార్థులు పాల్గొన్నారు.



## అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

అనంతపురం రూరల్ (కాకతీయ ఇంచార్జ్) మార్చి 18



స్థానిక ఇటుకలపల్లి సమీపంలోని అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్ లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం తెలుగు సంప్రదాయానికి అద్దం పట్టేలా ముస్తాబైంది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైర్మన్ అనంత రాముడు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని



ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉగాది అంటే కొత్త జీవితానికి నాంది అని, విద్యార్థులు కూడా తమ విద్యా సంవత్సరంలో కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మన సంస్కృతీ సంప్రదాయాలను గౌరవించడం ద్వారానే మనం ఉత్తమ పౌరులుగా ఎదగగలమని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రమేష్ నాయుడు మాట్లాడుతూ.. తెలుగు పండుగల విశిష్టతను నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే భావాన్ని మనకు నేర్పుతుందని, విద్యార్థులు అదే స్ఫూర్తితో చదువులో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సీ.ఏ.ఓ నరసింహారావు, ప్రిన్సిపాల్ శాలిని ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమడగూరు పోలీస్ స్టేషన్ ను,తనిఖీ చేసిన జిల్లాఎస్పీ ఎస్. సతీష్ కుమార్!

అమడగూరు(కాకతీయ)మార్చి 18 :



అమడగూరు స్థానిక స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్, లాకప్ గది, రిసెప్షన్, కంప్యూటర్ గదులు ను పరిసరాలను, పరిశీలించారు. స్టేషన్ నిర్వహణపై రికార్డుల నిర్వహణ, లాంగ్ పెండింగ్ కేసులు, ఎన్,డిపిఎస్, కేసులపై లోతుగా సమీక్ష నిర్వహించారు. మహిళలనుంచి వచ్చే ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. వివిధ కేసులలో
స్టేషన్లలో పట్టుబడిన వాహనాల కేసుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో భాగంగా



పోలీసులు నిర్వహించే అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. అలాగే సర్కిల్ పరిధిలోని గ్రామాల ప్రస్తుత పరిస్థితులను తెలుసుకొని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్టేషన్ కు వచ్చే
ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా, గౌరవంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అక్రమ మద్యం, ఇసుక రవాణా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడి పందాలు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని ఆదేశించారు.
బాల్య వివాహాలు, గంజాయి వినియోగం, సైబర్ మోసాలు, పోక్సో కేసులు మరియు నూతన చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రోన్ ద్వారా పెట్టాలి,
నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి, విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, రాత్రి వేళల్లో గస్తీలు బలోపేతం చేయాలని, చోరీలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . అవినీతికి తావులేకుండా నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలని, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎస్పి హామీ ఇచ్చారు.ఈ వార్షిక తనిఖీలో డిఎస్పీ విజయ్ కుమార్, సీసీ చిరంజీవి, సిఐ శ్రీనివాసులు, ఎస్సైలు ప్రదీప్,గోపాలకృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

యాడికి,(కాకతీయ) మార్చి 18 :



యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో ఈటే అచ్చన్న 5వ వర్ధంతి సందర్భంగా భార్య జ్ఞానక్షమ్మ, పెద్ద కుమారుడు ఈటే జాను, కోడలు దేవమని, మనవళ్లు అభిషేక్,బిట్టు, మనవరాలు ఇంద్రజ వీరి కుటుంబము ఆశ్రమంలోని వృద్ధుల కు,నిరాశ్రయులకు అన్నదానం చేసినట్లు ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ బుధవారం తెలిపారు.. ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఈటె జాను కుటుంబానికి అభినందనలు తెలిపారు.

# నల్లమాడ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పి





నల్లమాడ (కాకతీయ)18 మార్చి:

నల్లమాడ సర్కిల్‌లో పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి ఎస్ సతీష్ కుమార్ బుధవారం వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణపై రికార్డుల నిర్వహణ, లాంగ్ పెండింగ్ కేసులపై లోతుగా సమీక్ష నిర్వహించారు.మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని స్టేషన్లలో పట్టుబడిన వాహనాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని,ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అక్రమ మద్యం, ఇసుక రవాణా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడి పందాలు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలు, గంజాయి వినియోగం, సైబర్ మోసాలు, పోక్సో కేసులు నూతన చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రోన్ ద్వారా ప్రత్యేక నిఘా పెట్టాలని నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి, విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, రాత్రి వేళల్లో గస్తీలు నిర్వహించి,చోరీలను నియంత్రించాలన్నారు. అవినీతికి తావులేకుండా నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలని,ఈ వార్షిక తనిఖీలో డిఎస్పీ విజయ్ కుమార్, సీసీ చిరంజీవి, సిఐ శ్రీనివాసులు, ఎస్సై సతీష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

### - సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగులు, టిడిపి నాయకులు

నల్లమాడ (కాకతీయ):



మండల కేంద్రంలోని సత్యమ్మ దేవాలయంలో దివ్యాంగులు, తెలుగుదేశం నాయకులు సత్తెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం కావడం నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, వేగవంతంగా పోలవరం, అమరావతి నిర్మాణం, మెగా డీఎస్సీ , అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలు 6000 రూపాయలు జమ చేయడం, నేడు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం సంక్షేమ పథకాలు, రాష్ట్రానికి అనేక కంపెనీలు తీసుకు రావడం శుభదాయకమన్నారు.ఈ దివ్యంగుల బస్సు ప్రయాణ పథకం దివ్యంగులకు లబ్ది చేకూర్చి అన్నీ విధాలా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,కనుముక్కల శంకర, పాపారాయుడు, అరవింద్ బాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మణికుమారి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి

### - సాకే నరేష్ డిమాండ్

ధర్మవరం (కాకతీయ బ్యూరో) మార్చి 18



బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ధర్మవరంలో సత్యసాయి జిల్లా కార్యవర్గ సమావేశం ధర్మవరంలోని పెన్షనర్స్ భవన్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావొస్తున్న బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని, బీసీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేసిందని బీసీల రక్షణ చట్టం అమలు చేయలేదని, బీసీ కులాలకు ఫెడరేషన్లు ఏర్పాటు చేసి పవర్స్ లేని పదవులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతే కాకుండా చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యోగులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు కల్పించాలని, జనగణన తో పాటు బీసీల కులగనన చేయాలని డిమాండ్ చేశారు, కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్, ట్రెజరర్ కిషోర్, జిల్లా అధ్యక్షుడు మేకల రామాంజినేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, మురళి, గంగాద్రి, నారాయణస్వామి, వెంకటేశు, రంగస్వామి, కామన్న, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ ఎల్.పి.ఎం.ఎస్ పై గ్రామ సభ

### నిర్వహించిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ధర్మవరం రూరల్ (కాకతీయ బ్యూరో) మార్చి 18



మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో రైతుల యొక్క జాయింట్ ఎల్.పి.ఎం.ఎస్ పైన గ్రామ సభను జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతుల యొక్క సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ ఏప్రిల్ నాలుగవ తేదీన 1958 మందికి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, దీని ద్వారా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తదుపరి లబ్ధిదారులతో చర్చలు కూడా నిర్వహించి, వారి సమస్యలను విని, పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. తదుపరి పట్టణంలోని నిత్యావసర వస్తువుల గోడౌన్ తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పలు రికార్డులను వారు పరిశీలిస్తూ, చౌక ధాన్యపు డీలర్లకు కొలత సక్రమంగా ఉండే విధంగా పంపిణీ చేయాలని వారు సూచించారు. ఎక్కడ అవకతవకలకు తావు ఇవ్వరాదని తెలిపారు. తదుపరి పట్టణంలోని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ గ్యాస్ గోడౌన్ ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్నటువంటి రికార్డులను పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు రికార్డులను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. తదుపరి వారి నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్యాస్ లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సకాలంలో సిలిండర్లను పంపిణీ చేయాలని సూచించారు. తదుపరి రేగాటిపల్లి హైవే రోడ్ లో 2024లో పెట్రోల్ బంక్ అనుమతి కొరకు పెట్టుకున్న స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామ సుబ్బయ్య, తాసిల్దార్ సురేష్ బాబు, జిఎస్టి రమణబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

ధర్మవరం (కాకతీయ బ్యూరో) మార్చి 18

గ్రంథాలయ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని, అప్పుడే మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉందని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కమ్మన తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల గ్రంథాలయమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి పలు రికార్డులను పరిశీలించారు. తదుపరి తేరుబజారులో ఉన్న రీడింగ్ రూములు కూడా వారు పరిశీలించారు. అనంతరం గ్రంథాలయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠకులతో సమావేశాన్ని నిర్వహించి, గ్రంథాలయం యొక్క ప్రాధాన్యతను గుర్తిస్తూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. సమన్వయంతో అందరూ పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి, రాము, శివమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సమీక్ష

పెనుకొండ (కాకతీయ) మార్చి 18:



విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ మరియు ఇతర అధికారులతో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని విద్యుత్ సరఫరా పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా రైతులకు అందుతున్న విద్యుత్ సరఫరా నాణ్యతపై మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ట్రాన్స్‌ఫార్మర్లపై పెరుగుతున్న లోడ్, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి వేగం గ్రామాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. తక్కువ వోల్టేజ్, ఓవర్‌లోడ్ సమస్యలు,పాడైన విద్యుత్ లైన్ల మరమ్మత్తులు,కొత్త లైన్ల ఏర్పాటు అవసరం వంటి కీలక విషయాలను చర్చించారు.రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించే విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని మంత్రి సవిత కఠినంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ మోసెస్,డిప్యూటీ ఇంజినీర్లు చంద్రనాయక్, జ్యోత్స్న,ఏ డి శేషగిరి,ఐదు మండలాల అసిస్టెంట్ ఇంజినీర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

## గ్యాస్ సరఫరా అంతరాయం

### - మూడు రోజులుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### - వరుసలో నిలబడి సిలిండర్ల కోసం ఎదురుచూపులు

యాడికి, (కాకతీయ) మార్చి 18





యాడికి మండల కేంద్రంలో గత మూడు రోజులుగా గ్యాస్ సరఫరాతో తీవ్ర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో డోర్ డెలివరీ ఉన్నప్పటికీ, కొన్నిరోజులుగా పశ్చిమాషియలో యుద్ధం కారణంగా గ్యాస్ కొరత వస్తుందన్న వదంతులు రావడం, రెండురోజుల గ్యాస్ సిలిండర్ల సరఫరా ఆగిపోవడంతో అప్రమత్తమై ప్రజలు బుకింగ్ లు అధిక సంఖ్యలో చేయడం బుక్ చేసిన వినియోగదారులు ఒక్కసారిగా నేరుగా ఏజెన్సీకి రావడంతో రద్దీ ఏర్పడింది. సిలిండర్ల కోసం ప్రజలు వరుసలో నిలబడి వేచి చూశారు. సమాచారం అందుకున్న అధికారులు డిఎస్ఓ వెంకటేశ్వర్లు సి.ఎస్.డి.టి మల్లేష్ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు,సి ఐ శ్రీనివాసులు, ఏ ఎస్సై వెంకటేష్,ఆర్ఐ కిష్టప్ప,వీఆర్వో దామోదర్ నాయుడు, కుమారస్వామి ఏజెన్సీని పరిశీలించారు.సమస్యకు గల కారణాలు డీలర్ నాగరాజును అడిగి తెలుసుకున్నారు.అనంతరం వచ్చిన గ్యాస్ వినియోగదారులకు మార్చి 15 వరకు బుక్ చేసిన గ్యాస్ సిలిండర్లను ముందుగా పంపిణీ చేసి పెండింగ్ డెలివరీలను పూర్తి చేస్తారని గ్యాస్ సరఫరాపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు సర్దిచెప్పారు. అనంతరం మార్చి 16 తరువాత బుక్ చేసే వినియోగదారులకు ఇంటి వద్దకే గ్యాస్ డెలివరీ చేయాలని గ్యాస్ డీలర్ కు అధికారులు ఆదేశించారు.

## రంజాన్ తోఫా కిట్లు,చీరలు పంపిణీ

పెనుకొండ /గోరంట్ల కాకతీయ మార్చి 18:






శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నాయకులు కొలమి మహబూబ్ ఖాన్ కుమారుడు కొలిమి ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని బుధవారం రంజాన్ తోఫా కార్యక్రమం తన ఇంటి వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. మొదటిగా రంజాన్ మరియు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అనేక సంవత్సరాలు నుండి రంజాన్ తోఫా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. అందులో భాగంగానే పేద ముస్లిం మైనార్టీ కుటుంబాలు సంతోషంగా రంజాన్ పండుగను నిర్వహించుకోవాలని గోరంట్ల సిఐ శేఖర్ చేతుల మీదుగా 350 ముస్లిం కుటుంబాలకు అదేవిధంగా ఉగాదిని పురస్కరించుకుని,200 హిందూ కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్టు తో పాటు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొలిమి ఉమర్ ఖాన్ మాట్లాడుతూ రంజాన్ మరియు ఉగాది పండుగలను కేవలం మనం మాత్రమే కాకుండా ఖురాన్ లో చెప్పిన విధంగా మనతోపాటు ఇతరులను ప్రేమిస్తూ మహమ్మద్ ప్రవక్త బోధించిన సూక్తులకు అనుకూలంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఎదుటివారి యొక్క ఆకలిని గుర్తించి తన వంతుగా రంజాన్ పండుగ పర్వదినశీ సందర్భంగా కనీసం కొన్ని కుటుంబాలు సంతోషంగా వారి కుటుంబాలతో ఉండాలని ఉద్దేశంతో నా వంతుగా ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కొలిమి ఉమర్ఖాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కొలమి మహబూబ్ ఖాన్ ముస్లిం మైనార్టీ సోదరులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ
అనంతపురం - శ్రీ సత్యసాయి

## గ్యాస్ గోడౌన్ ఆకస్మిత తనికి

**- ఆర్డీఓ ఆనంద్ కుమార్**

<u>అమరాపురం (కాకతీయ )మార్చ18</u>

మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామంలో ఉన్న హెచ్.పీ గ్యాస్ గోడౌన్ మడకశిర ఆర్డీవో ఆనంద్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ జిబి శివకుమార్ కు




మేనేజర్ కర్ణాకర్ కు హెచ్.పీ గ్యాస్ వినియోగదారులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమరిపై ఉందని వారికి తెలియజేశారు. వినియోగదారులకు కాకుండా పక్కదారి పట్టించాలని చూస్తే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. స్టాక్ ఉన్నప్పుడే ఇండెంట్ పంపించి వినియోగదారులకు సమయానికి సిలిండర్లను అందజేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీనరసింహ, ఆర్ఐ విన్సెంట్ పాల్, వీఆర్వో శివన్న ఇతర సిబ్బందులు పాల్గొన్నారు.

# భూ సర్వే ను ప్రారంభించిన ఆర్డిఓ

<u>అమరాపురం( కాకతీయ )మార్చి 18</u>



మండల పరిధిలోని ఆలద పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి భూ సర్వే కార్యక్రమాన్ని స్థానిక ఆర్డిఓ ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం ఈ సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న కావున రెవెన్యూ సిబ్బంది జాగ్రత్తగా ఈ సర్వేను నిర్వహించాలని ఆయన సూచించారు. రైతులకు న్యాయం జరిగే విధంగా ఈ సర్వేను నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సర్వే ను పర్యవేక్షణలో ఎల్లప్పుడూ ఉండాలని తాసిల్దార్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీనరసింహ, ఆర్ ఐ విన్సెంట్ పాల్, మండల సర్వేయర్ పుట్టరాజు, సచివాలయ సర్వేయర్లు నాగరాజు, నారాయణస్వామి నాయకులు మాజీ సర్పంచ్ పాండురంగప్ప,ఎన్జీరప్ప పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం

<u>ధర్మవరం (కాకతీయ బ్యూరో) మార్చి 18</u>



ధర్మవరం పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు వంద మంది ముస్లింలకు రంజాన్ తోఫాలు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని ప్రముఖ క్రిమినల్ లాయర్ మరియు ధర్మవరం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నూర్ మహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్ మహమ్మద్ మాట్లాడుతూ, ప్రతి రంజాన్ పండుగ సందర్భంగా తన వంతుగా ముస్లిం సోదరులకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా తోఫాలు పంపిణీ చేస్తానని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థినికి గాయాలు

<u>అమరాపురం( కాకతీయ) మార్చి 18</u>



మండల పరిధిలోని ఆల్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గేటు ముందర రోడ్డు ప్రమాదం జరిగినది. హల్కూర్ పాత గ్రామం నుంచి హెచ్ ఎం ఎస్ బస్సు వాహనంలో విద్యార్థిని దిగి స్కూల్ పక్కన రోడ్డు మార్పు చేస్తుండగా ద్విచక్ర వాహన రుద్దారుడు విద్యార్థిని ఢీకొనడంతో గాయాలతో బయటపడింది. వెంటనే అక్కడున్నటువంటి ప్రజలు అప్రమత్తమై ఉన్నట్టేట్టుకు చరవాణి ద్వారా ఫోన్ చేయడంతో మెరుగు వైద్యం కోసం మడకశిర ప్రభుత్వ హాస్పటల్ కు తరలించారు. ఈ పాఠశాల రోడ్డు మరియు భవనాల అధికారులు వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు. అమరాపురం మడకశిర ప్రధాన రహదారి కావడంతో వాహనదారులు భారీ వేగంతో వెళ్తూ ఉంటారు. కావున స్పీడ్ బ్రేకర్లు ఉండటం వలన కాస్త నెమ్మదిగా వెళ్తారని వారు ఆశిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు.

## రోడ్డు బాగు చేయండి మహాప్రభు

<u>- చూచి చూడనట్లు వెళ్లిపోయిన ఎమ్మెల్యే</u>

<u>- ఎంపీడీవో పంచాయతీ సెక్రటరీ కూడా చూసి కూడా చూసినట్లు వెళ్లిపోయారు</u>

<u>- అమరాపురం హేమవతికి ప్రధాన రహదారులు గుంతలు మాయమై</u>

అమరాపురం (కాక తీయ )మార్చి 18

మండల పరిధిలోని హేమావతి గ్రామం పరిధిలో ఉన్న హేమావతి అమరాపురం ప్రధాన రహదారులు ఉన్న తాగునీటి బోర్డులు ఉన్న విషయము విధితమే. గత తొమ్మిది మాసాల నుంచి పైపు లీకేజీ వల్ల ప్రధాన రహదారి గుంతల మయం అయినటువంటి విషయం కూడా విధితమే. ఇటు హార్ అండ్ బి అదర్ కారులు కానీ అటు పంచాయతీ అధికారంలో గాని పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం. అంతేకాకుండా మంగళవారం రోజు సాక్షాత్తు మడకశిర శాసనసభ్యులు



టిటిడి పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు హేమావతి నుంచి మద్దనకుంట వయ అమరాపురం బసవనపల్లిపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన రహదారి గుంతల మయం అయినటువంటి విషయం మర్చిపోయారా అని స్థానిక ప్రజలు ఆరా తీస్తున్నారు. గత తొమ్మిది ఎనిమిది మాసాల నుంచి గుంతల మాయమైనటువంటి విషయము అధికారులకు తెలిసిన కూడా ఎందుకు పట్టించుకోరు ఆ దేవునికి ఎరుక. పలుసార్లు పత్రిక విలేకరులు తెలియజేసిన స్థానిక ఎంపీడీవో కానీ, ఈ ఓ ఆర్ డి కానీ, పంచాయతీ కార్యదర్శి కానీ పట్టించుకోవడం గమనర్సనీయం. పలుసార్లు అధికారులకు గ్రామ ప్రజలు తదితరులు తెలియజేసిన ఎందుకింత నిర్లక్ష్యమని వారు ప్రశ్నిస్తున్నారు. అదే కాకుండా మలుపు రోడ్డు, సింగల్ రోడ్డు కావడంతో ద్విచక్ర వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఉంది ఇటు ఆర్ అండ్ బి అధికారులు కానీ అటు పంచాయతీ అధికారులు కానీ పట్టించుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు కానీ హార్ అండ్ బి అధికారులు కానీ వెంటనే స్పందించి ఆ రోడ్డును మరమ్మతులు చేయాలని లేనియెడల పంచాయతీ అధికారులు పైప్ లైన్ ను మరమ్మత్తులు చేయించాలని స్థానిక ప్రజలు విన్నవించుకుంటున్నారు.

# పరిశుభ్రతే ఆరోగ్యానికి మొదటి మెట్టు






- చెత్త నిర్వహణలో ప్రజలు ముందుకు రావాలి
- ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామంగా మారాలి
- స్వచ్ఛ రథం ప్రారంభోత్సవంలో హరీష్ బాబు పిలుపు

<u>తాడిమర్రి (కాకతీయ బ్యూరో) మార్చి 18</u>

ధర్మవరం నియోజకవర్గ ప్రజలు, గ్రామాలు మరియు పట్టణాలలో పరిశుభ్రతను కాపాడుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పిలుపునిచ్చారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని బుధవారం తాడిమర్రి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం (ఎంపీడీఓ) వద్ద ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో హరీష్ బాబు స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలు మరియు పట్టణాలలో పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు పరిశుభ్రతే మొదటి అడుగు అని, మన పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు.

స్వచ్ఛ రథం కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించడం, ముఖ్యంగా డ్రై వేస్ట్‌ను వేరు చేసి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. చెత్తను సరైన విధంగా నిర్వహించడం ద్వారా గ్రామాలు మరింత అందంగా మారడమే కాకుండా, వ్యాధుల నివారణకు కూడా ఇది ఎంతో దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమం ప్రత్యేకతగా, చెత్తను అందజేసే ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులను ప్రోత్సాహకంగా అందించే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. దీని ద్వారా ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెరగడంతో పాటు, వారు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మరియు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ స్వచ్ఛ రథం కార్యక్రమం గ్రామాల రూపురేఖలను మార్చే దిశగా ఒక కీలక అడుగు అని హరీష్ బాబు అన్నారు. ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామం గా మారాలని, అందుకు ప్రజల సహకారం అత్యవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.ఓ ఏ.వీ. రంగారావు, డిప్యూటీ ఎం.పీ.డీ.ఓ విరశేఖర్ నాయుడు, మండల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రాగానే
# రూ.3వేలు పింఛన్ పెంచాం

- దివ్యాంగుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇది
- దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- ధర్మవరంలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన పరిటాల సునీత
- బస్సుల్లో దివ్యాంగులకు సహకరించాలన్న ఎమ్మెల్యే సునీత

<u>ధర్మవరం (కాకతీయ బ్యూరో) మార్చి 18</u>



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగులకు 3వేల రూపాయలు పింఛన్ పెంచిందని, ఇప్పుడు అదే దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోందని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగిన దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ధర్మవరం ఆర్టీసీ డిపో ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, ఆర్టీసీ అధికారులు, దివ్యాంగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జెండా ఊపి దివ్యాంగులు ప్రయాణించే బస్సును ఎమ్మెల్యే సునీత ప్రారభించారు. అనంతరం వారితో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. జీరో ఫేర్ టికెట్ ను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదు, వారు అన్ని రంగాల్లోను



రాణిస్తున్నారన్నారు. వారికి ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. దివ్యాంగులను మొదటి నుంచి ప్రోత్సహిస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనన్నారు. కూటమి ప్రభుత్వం రాక ముందు అందరికీ ఇస్తున్నట్టుగానే దివ్యాంగులకు కూడా 3వేల రూపాయలు మాత్రమే పెన్షన్ ఇచ్చేవారన్నారు. కానీ ప్రభుత్వం రాగానే దివ్యాంగుల స్థితిగతుల్లో మార్పు తేవాలని.. వారికి ఆర్థిక చేయూతనందిచాలని.. పింఛన్ ను 6 వేలు చేశారన్నారు. గతంలో 50శాతం మాత్రమే ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఉండేదన్నారు. ఇప్పుడు దివ్యాంగులకు పూర్తిగా ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. 100 శాతం వికలత్వం ఉన్న వారికి సహాయంగా వచ్చే వారికి కూడా టికెట్ లో 50 శాతం రాయితీ ఇస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 11 లక్షల మందికి దీని ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు కూడా అందిస్తున్నామని చెప్పారు. అవసరమైన వారు దరఖాస్తు చేసుకుంటే ప్రధాన్యత వారిగా దీనిని అందిస్తారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేటప్పుడు వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దివ్యాంగులకు సీట్లు ఇచ్చి తోటి ప్రయాణీకులు కూడా సహకరించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.



### అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో
## జె.ఎన్.టి.యు.ఎ - ఇంటర్ యునివర్సిటి పురుషుల మరియు మహిళలు జట్టు ఎంపిక

<u>అనంతపురం రూరల్ (కాకతీయ ఇంచార్జ్) మార్చి 18</u>



అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో జె.ఎన్.టి.యు.ఎ ఇంటర్ యునివర్సిటి పురుషుల మరియు మహిళలు ఖోఖో జట్టు ఎంపిక కోసం సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కే. శ్రీనివాసులు తెలియజేసారు. ఈ జట్టు ఎంపికకు ముఖ్య అతిధిగా డాక్టర్. టి. నారయణ రెడ్డి, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రెటరీ, జె.ఎన్.టి.యు.ఎ, అనంతపురం విచ్చేసారు. ఈ సందర్భంగా డాక్టర్. టి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, అనంతలక్ష్మి కళాశాలకు జె.ఎన్.టి.యు.ఎ స్పోర్ట్స్ కౌన్సిల్ నిర్ధారించిన విధంగా ఖోఖో సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించే గురుతర భాద్యతను అప్పగించామని




తెలియజేసారు. ఈ సందర్బంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్. టి. నారయణ రెడ్డి మాట్లాడుతూ అనంతలక్ష్మి కళాశాలకు ఏ కార్యక్రమ నిర్వహణ భాద్యత అప్పగించినా సమర్ధవంతమైన జట్టుకు కావలసిన విధంగా ఏర్పాటు చేసి మంచి మెరికల్లాంటి విద్యార్థులను వివిధ రకాల క్రీడల పోటీలకు సంసిద్ధంగా తయారు చేసి కళాశాల ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలపారని తెలియచేసారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అనంతరాముడు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు, ప్లేస్మెంట్స్ తో పాటు క్రీడా సామర్ధ్యాలను పెంపొందించేందుకు కళాశాలలో అన్ని వసతులు ఏర్పాటు చేసి అంతర్జాతీయ స్థాయిలో క్రీడలకు విద్యార్థులను తయారు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి డాక్టర్. టి. నారయణ రెడ్డి, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రెటరీ, జె.ఎన్.టి.యు.ఎ, అనంతపురం కళాశాల చైర్మెన్ ఎమ్. అనంత రాముడు, ప్రిన్సిపాల్ డాక్టర్. కే. శ్రీనివాసులు, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డాక్టర్. ఎమ్. సురేంద్ర నాయుడు, ఫిజికల్ డైరెక్టర్స్ మల్లికార్జున, బి. ధనలక్ష్మి ఇతర కళాశాలల ఫిజికల్ డైరెక్టర్ లు, అనంతలక్ష్మీ కళాశాల విద్యార్థులు, వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం, నాటు సారా అక్రమంగా విక్రయిస్తేచట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు

**- రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య**

<u>ధర్మవరం (కాకతీయ బ్యూరో) మార్చి 18</u>



కర్ణాటక మద్యం, నాటుసారా అక్రమంగా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు అని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక మద్యం కానీ, నాటు సారా కానీ విక్రయించరాదని తెలిపారు. ఈ తనిఖీలో భాగంగా స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఎక్సైజ్ ఏపీ సురక్ష యాప్ ద్వారా ప్రతి షాపులో ప్రతి బాటిల్ ను స్కాన్ చేసి అమ్మకాలు జరపాలి అని, అదేవిధంగా తరచుగా బెల్ట్ షాపులు పై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలి అని తెలిపారు. ఎక్సైజ్ నేరములు చేసే వ్యక్తులను, పాతనేరస్థులను బైండోవర్ కేసులు నమోదు చేయాలి అన్నారు. అదేవిధంగా ప్రతి షాప్ లో ఎమ్మార్పీ రేట్లను అమలు చెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ చంద్రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published & Owned by Mandalapu Benarji Naddh and Printed at Raghava Printers, D.No. 28-6-390/1, MIG-90, A.P. Housing Bord Colony, Near Masque, ANANTAPUR, A.P and Published at D.No. 28-6-390/1, MIG-90, A.P. Housing Bord Colony, Near Masque, ANANTAPUR, A.P , Editor.: Mandalapu Benarji Naddh